

దేశం కోసం చనిపోయిన వారు

ఎల్లకాలం బతికే ఉంటారు

- భగత్ సింగ్


REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com


మొబైల్ నెంబర్ : 9642067900



సంపుటి : 1 | సంచిక : 115 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (9-10-2022) | పేజీలు : 8


# వైసీపీ ప్రభుత్వానిది ఆదాయంలో ప్రగతా? అప్పుల్లో ప్రగతా?

- రాష్ట్ర సొంత రాబడులు కేవలం 36 శాతం మాత్రమే....
- 64శాతం అప్పులు, కేంద్రం గ్రాంట్లే
- ఏడాదిలో చేయాల్సిన అప్పులు అయిదు నెలల్లోనే చేయడమే ఆర్థికాభివృద్ధా?
- జీఎస్టీ ఆదాయం జాతీయ సగటు కంటే రాష్ట్ర సగటు ఎక్కువయితే మౌలిక వసతుల కల్పన ఎందుకు చేయడం లేదు.




**అమరావతి, (జనస్వరం) :** రాష్ట్రంలో జీఎస్టీ, ఇతర పన్నుల ద్వారా వచ్చే ఆదాయం జాతీయ సగటు కంటే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సగటు ఎక్కువగా ఉంది అని వైసీపీ ప్రభుత్వం ఘనంగా చెబుతోంది. అదే నిజమైతే ఆ పన్నులు చెల్లించిన సామాన్య ప్రజలకు, వ్యాపారులకు, పరిశ్రమల నిర్వాహకుల అభివృద్ధి కోసం ఈ ప్రభుత్వం ఏం చేస్తోంది? జీఎస్టీ ఆదాయం గత ఆర్థిక సంవత్సరంలోని తొలి ఆరు నెలలతో పోలిస్తే . ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో రూ.6 వేల కోట్లు ఎక్కువగా వచ్చింది. అంటే ఎంతోమంది తమ రక్తాన్ని చెమటగా మార్చి పన్నులు చెల్లిస్తే %--% వారికి కనీస మౌలిక వసతుల కల్పనను కూడా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఈ రాష్ట్రం పారిశ్రామిక వ్యతిరేక విధానాల మూలంగా కొత్తగా పెట్టుబడులు కూడా రావడం లేదు. పెట్టుబడులు పెట్టాలని వచ్చే పారిశ్రామికవేత్తలు సైతం పాలక పక్ష వైఖరితో వెనక్కి వెళ్లిపోతున్నారు. ఈ మూడేళ్ళ పాలన కాలంలో ఎన్ని కొత్త పరిశ్రమలు, ఎన్ని వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయో చెప్పగలరా? ఇందుకు సమాధానం లేకపోగా రాష్ట్రంలో ఆర్థిక ప్రగతి అద్భుతంగా ఉంది. అని ప్రజలను మభ్యపెడుతున్నారు.

కాగ్ లెక్కల ప్రకారం చూసినా.. గణాంకాలు పరిశీలించినా ఈ రాష్ట్రంలో ఆర్థిక ప్రగతి- ఆదాయంలో కాదు అప్పుల్లోనే ఉంది అని అర్థం అవుతోంది. తొలి అయిదు నెలల్లో రూ.1,03,975 కోట్లు రాబడి సమకూరినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా సమకూర్చుకొన్న ఆదాయం రూ.36,902 కోట్లు మాత్రమే. అంటే మొత్తం సమకూరిన రాబడిలో ఇది 36 శాతం మాత్రమే. అప్పులు రూ.44,593 కోట్లు కాగా, కేంద్రం గ్రాంట్లు, పన్నుల వాటా రూ.8,290 కోట్లు, గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూ.14,190 కోట్లు. అంటే అప్పులు, గ్రాంట్లు ద్వారా వచ్చింది 64శాతం. ఇక ఇందులో ఆర్థికాభివృద్ధి ఏమిటో చెప్పాలి. బడ్జెట్ అంచనాల ప్రకారం ఆర్థిక సంవత్సరం మొత్తంలో చేయాల్సిన అప్పు మొదటి అయిదు నెలల్లోనే చేశారు. అంటే వైసీపీకి ప్రభుత్వానికి అప్పులు చేయడంలో కూడా ఒక విధానంగానీ, బడ్జెట్ అంచనాలు పట్టించుకోవడంగానీ లేదు అని అర్థమవుతోంది. ప్రభుత్వ సొంత ఆదాయ మార్గాలు పెంచుకోకుండా అప్పుల మీద బండి లాగించాలని చూడటం వాస్తవం కాదా? పొరుగు రాష్ట్రాల్లో సొంత ఆదాయ మార్గాలు పెంచుకొంటున్నారు. అందుకనుగుణంగా పారిశ్రామిక, ఉపాధి అవకాశాల మెరుగుదలకు కావల్సిన విధానాలు అవలంభిస్తున్నారు. ఆంధ్ర ప్రదేశ్ లో మాత్రం కనీస అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం లేదు. ప్రజల నుంచి మాత్రం పన్నులు ఆదాయం జాతీయ సగటు కంటే ఎక్కువ రాబట్టాం అంటూనే ఎక్కడయినా పన్ను రాకుండా పోతుందేమో చూసి కఠినంగా ఉండండి అని అదేశాలు ఇస్తున్నారు. అంటే ఈ పాలకులకు ప్రజలకు కావల్సిన వసతులు, అభివృద్ధి మీద కంటే పన్నులు వసూలు మీద శ్రద్ధ ఎక్కువగా ఉంది. వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే మూడేళ్ళల్లో రాష్ట్ర ఆదాయాలు, అప్పులు, పెట్టుబడి వ్యయాలపై శ్వేత పత్రం విడుదల చేయాలి.

## "నా సేవ కోసం.. నా వంతు"కు రూ.3.10 లక్షలు విరాళం

- దేగల మహేష్‌ని అభినందించిన పీఏసీ సభ్యులు కొణిదెల నాగబాబు



**హైదరాబాద్, (జనస్వరం) :** "నా సేన కోసం.. నా వంతు.." కార్యక్రమం కోసం అనంతపురం జిల్లాకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త దేగల మహేష్ రూ. 3.10 లక్షలు డీ.డీ. రూపంలో జనసేన పార్టీకి విరాళంగా అందజేసారు. జనసేన పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు చేపడుతూ జనసేనకు మద్దతుగా నిలబడుతున్న దేగల మహేష్‌ని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు కొణిదెల నాగబాబు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన అనంతపూర్ యువ నాయకులు పాలగిరి చరణ్ తేజ, కదిరి జనసేన పార్టీ మండలాధ్యకులు చిల్లా మహేష్ బాబు, జనసైనికులు పీ.శ్రీనివాసులు, చిల్లా చంద్రశేఖర్, కొట్టి కుమార్, బండి సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.






## అక్రమ అరెస్టులతో ప్రశ్నించేతత్వాన్ని ఆపలేరు ?

జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి, అమ్మిశెట్టి వాసు


వివరాలు 4 లో...







దారి మళ్ళుతున్న తమ నిధులకు నిరసనగా ఉద్యమబాట పట్టిన గ్రామ సర్పంచులు!!

# పాలన చేస్తోంది ప్రభుత్వమా ? పవన్ కళ్యాణా ??



ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలందరి బాగోగులు చూసుకునే బాధ్యత ఉంది. రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులు పరిరక్షించేలా, అందరికి సమాన అవకాశాలు కల్పిస్తూ, శాంతి భద్రతలు విఘాతం కలగకుండా చూసుకోవాలి. కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చాక అప్పు తీసుకురావటం వాటిని వాళ్ళ వాళ్ళకి దోచి పెట్టడం తప్ప రాష్ట్రంలోని పరిస్థితులను పట్టించుకునే స్థితిలో లేదు. రాష్ట్రంలో ఎంతో మంది కౌలు రైతులు అనేక ఇబ్బందుల వల్ల అప్పులు తిరిగి చెల్లించలేని పరిస్థితులలో ఆత్మ హత్యలు చేసుకుంటుంటే రాష్ట్ర ప్రభుత్వం రైతులకి భరోసా కల్పించే ప్రయత్నం కూడా చెయ్యట్లేదు.

రైతుల కష్టాలు అందరికి తెలిసినవే అయినా కూడా ఏ ప్రభుత్వంకూడా వాటిని పరిష్కరించే మార్గాన్ని చూడట్లేదు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఆ పరిస్థితి ఇంకా దారుణంగా తయారయ్యింది. కొత్త కొత్త నిబంధనలు తెచ్చి కౌలు రైతుల సంఖ్యను తగ్గించే ప్రయత్నం చేస్తోంది. అలాగే 5 మందికే కార్డులు ఇస్తే చాలు అని టార్గెట్ పెట్టుకొని మిగితా వాళ్ళందరిని గాలికి వదిలేసింది. రైతు భరోసా కేంద్రాలు పెడుతున్నాం అని కాంట్రాక్టులు తీస్కోటంలో ఉన్న శ్రద్ధ రైతులకు ఉపయోగపడటం లేదు. రైతు భరోసా కేంద్రాలు పెట్టి ఎంత మందికి విత్తనాలు సరఫరా చేసారు? ఎంతమందికి ఎరువులు అందించారు? మద్దతు ధర అందించటంలో కానీ, పంటను దాచుకోటానికి గోడౌన్ల విషయంలో కానీ రైతుకు ఎంత మేర సహాయం అందించారు. వైసీపీ ప్రభుత్వం రాగానే ఆంధ్రప్రదేశ్ మీద ప్రకృతి పగపట్టింది. ఎప్పుడు చూసినా ఏవో ఒక తుఫాన్లు లేక వరదలు. దీంతో రైతు చాల నష్ట పోయాడు. ఏ ఒక్క తుఫాన్ నష్ట పరిహారం అయినా పూర్తిగా అందరికి అందించారా? తిరిగి పెట్టుబడి పెట్టడానికి సహాయం చేసారా ? రాష్ట్ర ప్రభుత్వం దేనికి నడుస్తున్నట్టు. కేంద్ర ప్రభుత్వం డబ్బులు మాత్రమే ఇవ్వగలదు రాష్ట్ర ప్రభుత్వమే దగ్గరుండి రైతును కాపాడాలి. అది వదిలేసి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన డబ్బులు ఇచ్చేసి మా పని అయిపొయింది అని చెప్తోంది రాష్ట్ర ప్రభుత్వం. ఇటువంటి బాధ్యతలేని ప్రభుత్వం వల్ల రాష్ట్రంలో అనేక మంది కౌలు రైతులు ఆత్మ హత్యలు చేసుకున్నారు. వాటి మీద కూడా ప్రభుత్వం బాధ్యత వహించట్లేదు. వారికి రావాల్సిన డబ్బులు ఇవ్వకుండా వాటిని కౌలు రైతుల ఆత్మ హత్యలు కాదని చిత్రీకరించే ప్రయత్నం చేస్తోంది. మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతుకు 7 లక్షలు ఇస్తాం అని గొప్పగా చెప్పిన వైసీపీ పార్టీ ఏ ఒక్కరికి కూడా డబ్బులు పూర్తి గా ఇవ్వలేదు.

ఇలా రాష్ట్ర ప్రభుత్వం చెయ్యాల్సిన పనిని జనసేన పార్టీ తరపున పవన్ కళ్యాణ్ గారు చేస్తున్నారు. ప్రభుత్వం రైతు కుటుంబాల దగ్గరకు వెళ్లి వాళ్ళకి భరోసా నింపి వారికీ డబ్బులు ఇవ్వాల్సి ఉండగా ఇప్పుడు జనసేన పార్టీ ఆ రైతు కుటుంబాలను పరామర్శించటానికి పూనుకుంది. అంతే కాకుండా తన సొంత డబ్బులు రైతులకి ఇచ్చి వాళ్ళలో భరోసా నింపే ప్రయత్నం చేస్తున్నారు. ఇది జనసేన పార్టీ చెయ్యాల్సిన పని కాదు. మనం అంతా ఎందుకు పన్నులు కడుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా నడవాలని కదా? మరి రాష్ట్ర ప్రభుత్వం కాకుండా ఎందుకు జనసేన పార్టీ రైతు కుటుంబాలను ఆదుకోవాలి. మనం ఎన్నుకున్న రాష్ట్ర ప్రభత్వం మన రైతు సోదరులను ఎందుకు ఇలా వదిలేసింది. అన్నం పెడుతున్న మన రైతు చనిపోతే కనీసం వాళ్ళని పరామర్శించే దిక్కు కూడా లేదా?

## ఎడిటోరియల్

ప్రభుత్వం రైతులను కులాలుగా విడదీయ్యటంలో ఉన్న ఆంతర్యం ఏంటి. ఒక రైతు చనిపోతే ఆ అప్పులు కట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం సహాయం చెయ్యదా? అంతే కాకుండా కేవలం కొంత మందికి మాత్రమే కార్డులు ఇస్తాం అంతే మిగితా రైతులు ఎందుకు పంటలు పండించాలి. వాటిని ప్రభుత్వానికి ఎందుకు అమ్మాలి. రైతులు అందరు పంటలు పండించాలి. వాటిని మీ దళారుల ద్వారా మీరు సొమ్ము చేసుకోవాలి. కానీ రైతుని మాత్రం ఆదుకోరు. వాళ్ళ కుటుంబానికి ఆపద వస్తే మాత్రం పట్టించుకోరు. ఎటువంటి ప్రభుత్వం ఈ రాష్ట్రంలో నడుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు 100 శాతం మందిని ఆదుకోలేదు. కానీ మరి దారుణంగా ఏ ఒక్కళ్లని ఆదుకోడానికి సిద్ధం గా లేదా? వేలల్లో కౌలు రైతులు మరణిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వ మౌనం దేనికి సంకేతం. క్రితం ప్రభుత్వంలో జరిగిన తప్పులు సరిదిద్దటానికి మిమ్మల్ని ఎన్నుకుంటే వాళ్ళు ఎం చేసారో మేము కూడా అదే చేస్తున్నాం అని చెప్తే ఇంకా మిమ్మల్ని ఎన్నకున్నట్టు. అయితే మిమ్మల్ని ఎన్నుకోటంలోనే తప్పు జరిగింది. ఆ తప్పు సరి చెయ్యటానికే జనసేన పార్టీ ప్రభుత్వం చెయ్యాల్సిన పని చేస్తోంది. ఆంటే జనసేన మరో ప్రభుత్వాన్ని నడుపుతోందా? దానికి అవకాశం ఎవరిచ్చారు? మీ అసమర్ధత చేతకాని తనం కాదా?

రాష్ట్రంలో ఉన్న జనసైనికులు అందరు కూడా ప్రతి కలెక్టర్ దగ్గరకి వెళ్లి ఆత్మ హత్య చేసుకున్న రైతుల లిస్ట్ తో వాళ్లందరికీ నష్ట పరిహారం వచ్చే దాక పోరాడాలి. మనం పన్నులు కడుతోంది అందుకే. మన జేబులోంచి ఇవ్వటం కన్నా రాష్ట్ర ప్రభుత్వం చేత పని చేయించటం ముఖ్యం.

Written By
ట్విట్టర్ : @vss_ramesh

## పోడారాల పల్లి గ్రామ ప్రజలకు పునరావాసం కల్పించండి

### జనసేనపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి



**ధర్మవరం (జనస్వరం) :** నియోజకవర్గంలోని ముదిగుబ్బ మండలం పోడరాలపల్లి గ్రామానికి చెందిన వారికి పునరావాసం కల్పించాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆర్డీఓ తిప్పే నాయక్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పోడరాలపల్లి గ్రామానికి చెందిన జిల్లేడు బండ ప్రాజెక్టు 0.48 టిఎంసి ఉన్నది. ఇందుగ్గాని ప్రభుత్వం రిజర్వాయర్‌ను పెంచుతూ డ్యాం నిర్మాణం చేపట్టడంతో 2.48 టీఎంసీ కెపాసిటీకి పెంచడంతో ఆ గ్రామంలో నీరు వచ్చి, గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. అదేవిధంగా పుట్టపర్తి నియోజకవర్గం బుక్కపట్నం మండలానికి సంబంధించిన రామసాగరం, గోపాలపురం గ్రామాలకు సంబంధించి దాదాపుగా ఎనిమిది వందల ఎకరాలలో గల పంటలు ముంపుకు గురవుతున్నాయని, ముంపుకు గురైన రైతులకు నష్టపరిహారం ఎంత చెల్లిస్తారనేది ప్రకటించిన తర్వాతనే, ప్రాజెక్టు పనులు ప్రారంభించాలని వారు కోరారు. తదుగుణంగా అధికారులు త్వరలోనే నిర్ణయాలు తీసుకొని రైతులను, ప్రజలను ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు అడ్డగిరి శ్యాం కుమార్, మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త శీనివాసులు, రూరల్ మండలం కన్వీనర్ నాగ సుధాకర్ రెడ్డి, జిల్లా ఐ.టి కోఆర్డినేటర్ పసల శ్యాంసుందర్, పేరూరు శ్రీనివాసులు, కోటికి రామాంజి, దాడి తోటి కృష్ణయ్య, నారాయణస్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ఏలూరులో జనసేన పోరుబాట



**ఏలూరు, (జనస్వరం) :** ప్రజా సమస్యలపై జనసేన పోరుబాటలో భాగంగా ఆదివారం స్థానిక 42వ డివిజన్ కొత్తపేటలో పాదయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ కొత్తపేటలో రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని, మంచినీటి కొరత తీవ్రంగా ఉందని, అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందడం లేదని, కుంటి సాకులు చూపించి అర్హులైన వృద్ధులకు వైసిపి ప్రభుత్వం పెన్షన్లను తొలగిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అధికార పార్టీకీ ప్రత్యామ్నాయంగా ఏదైనా ఉందంటే అది జనసేనపార్టీ మాత్రమే అని, రాష్ట్రంలో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రతి సమస్యపై స్పందించిన తీరు విధానంపై ప్రజలు ఆకర్షితులవుతున్నారన్నారు. అధికార ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు దూషించుకోవడమే తప్ప ప్రజా సమస్యలపై దృష్టి సారించకుండా పాలనా యంత్రాంగం మరుగున పడేలా చేస్తున్నారని, రాష్ట్రంలో ఎటువంటి పరిశ్రమలు స్థాపన చేయకుండా కేవలం ప్రకటనలకే పరిమితం అవుతున్నారని, నిరుద్యోగులకు ఉపాధి కల్పన లేక పరాయి రాష్ట్రాలకు తరలి పోతున్నారని, ఒక పక్క సంక్షేమ పథకాలు ఇస్తున్నామని గొప్పలకు పోయి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం నెట్టి వేస్తుందన్నారు. సంక్షేమ పథకాలు అమలు పరచాలంటే రాష్ట్రంలో ఆర్థిక అభివృద్ధి జరగాలి కానీ ఏ ప్రక్కన చూసిన అప్పులే తప్ప ఆదాయం లేని రాష్ట్రంగా నిలిచిపోతుందని, మరో ప్రక్కన రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానాన్ని నిలబెడతానని చెప్పిన మాటను నిజం చేశారు. గంజాయి స్మగ్లింగ్ దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉండడం జగన్ మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి అని రెడ్డి అప్పల నాయుడు ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయవాడ ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**విజయవాడ, (జనస్వరం) :** మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జనసేనపార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో పశ్చిమ నియోజకవర్గ ఇంఛార్జ్ విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ అహింస, సత్యం, శాంతి మార్గాలను చూపిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ అని వారు సూచించిన మార్గంలో ప్రతి ఒక్కరు ప్రయాణిస్తే విజయాలు సాధించడం చాలా సులువని, 200 సంవత్సరాలు పాలించిన బ్రిటిష్ వారిని అహింసా మార్గంలో దేశం నుంచి పారద్రోలి భరతమాతకు భారతదేశానికి స్వేచ్ఛ వాయువులు ప్రసాదించారంటే వారు పాటించిన అహింస మార్గమే అందుకు కారణమని అటువంటి గొప్ప మార్గాన్ని నేడు ప్రపంచం మొత్తం పాటిస్తున్నారని, అదేవిధంగా సత్యానికి చాలా బలం ఉంటుందని అది అవినీతిపరులను అక్రమార్కులను ప్రశ్నిస్తుందని సత్యాన్ని ఆచరించే వ్యక్తి ఎటువంటి వ్యక్తినైనా ఎదిరిస్తారని అది సత్యం తాలూకా గొప్పతనం అని ఆచరణలో చూపిన వ్యక్తి గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసరావు, సింగనం శెట్టి రాము, తవ్వ మారుతి, నూనె సోమశేఖర్, సావింకర్, నరేష్, బావిశెట్టి శ్రీనివాస్, పిల్ల శ్రీకాంత్, బంగారు నూకరాజు, కిలాని, రాము, యాదవ్ రావుల, అఖిల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మాడుగులలో జనసేనపార్టీ కార్యాలయం ప్రారంభం



**మాడుగుల (జనస్వరం) :** మాడుగుల నియోజకవర్గం మాడుగుల ఘాట్ రోడ్ జంక్షన్ లో జనసేన నాయకులు రాయపరెడ్డి కృష్ణ ఆధ్వర్యంలో జనసేన నూతన కార్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర జనసేన నాయకులు, వీర మహిళలు ముఖ్య అతిథులుగా విచ్చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొని, ముందుగా గాంధీ జయంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి పుష్పాలతో నివాళులర్పించారు. అనంతరం సభను ఉద్దేశించి ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జి విజయ్ కుమార్, కోన తాతారావు మాట్లాడుతూ మాడుగుల నియోజకవర్గంలో ఇంతవరకు ఏ పార్టీ అధికారంలో ఉన్న ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగాను, పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్న బూడి ముత్యాల నాయుడు రెండు సార్లు ఎమ్మెల్యే అయిన నియోజకవర్గానికి ఒరిగిందేమీ లేదని కనీసం రోడ్లు కూడా సరిగా లేవన్నారు. రాష్ట్రంలో పంచాయతీలు పరిస్థితి, ముఖ్యంగా మీ నియోజకవర్గంలో పంచాయతీల పరిస్థితి మరీ దారుణంగా ఉందన్నారు. కనుక మీకు ప్రజలు అప్పగించిన బాధ్యతను నిర్వర్తించాలని మీ వలన నియోజకవర్గానికి ఒరిగేది ఏమీ లేదని, మాడుగుల నియోజకవర్గ అభివృద్ధి కోసం మీరు కనీసం ఏమైనా చేశారా ఒకసారైనా ఆలోచించుకోవాలని బూడి ముత్యాల నాయుడుని ప్రశ్నించారు. మాడుగుల నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే జనసేనను కచ్చితంగా మాడుగులలో గెలిపించుకోవాలని జనసైనికులకు పిలుపునిచ్చారు. నాలుగు మండలాల నుంచి సుమారుగా 1500 వరకు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ ఇన్చార్జి పసుపులేటి ఉషాకిరణ్, అరుకు పార్లమెంటరీ ఇన్చార్జి వంపూరి గంగులయ్య, జీవీఎంసీ జనసేన ఫ్లోర్ లీడర్ బి శెట్టి వసంత లక్ష్మి, లీగల్ సెల్ సభ్యురాలు కరణం కళావతి, ఉత్తరాంధ్ర జనసేన నాయకులు ముక్క శ్రీను, గుర్రాల శ్రీనివాసు, జనసేన నాయకులు కాదా శ్రీను, సోమశేఖర్, జనసేన ఐటీ విభాగం భరత్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

## నారాయణపురంలో "నా సేన కోసం నా వంతు"



**ఉంగుటూరు, (జనస్వరం) :** స్థానిక నియోజకవర్గంలోని నారాయణపురం జనసేనపార్టీ కార్యాలయంలో ఆదివారం "నా సేన కోసం నా వంతు" నిర్వహించారు. ప్రజల పక్షాన నిరంతరం పోరాడే వ్యక్తి జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ ఇంచార్జి ధర్మరాజు మాట్లాడుతూ ఆయనకు అండగా నిలబడేందుకు ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు నిమ్మల మౌనిక, మద్దాల విజయ లక్ష్మి, తోట పవన్, అయ్యప్ప సురత్తుల, కందులపాటి సత్యనారాయణ, వాసు రాజు, నాగు కపెల్లి, చైతన్య మకని, మద్దాల ఉమా తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురంలో జనసేన నాయకుల శ్రమదానం



**అనంతపురం (జనస్వరం) :** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా అనంతపురం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరామిరెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు శ్రమదానం చేశారు. అనంతపురం నియోజకవర్గంలో జేఎన్టీయూ కాలేజ్ మొదటి గేట్ ముందు ఉన్న మెయిన్ రోడ్ లో అతి ప్రమాదకరమైన గుంతలు పడి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక ప్రజలు ఇక్కట్లను గమనించి ప్రజల సౌకర్యార్థం లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి సొంత నిధులతో రోడ్డుకు మరమ్మత్తులు చేయడం జరిగింది. మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి స్ఫూర్తితో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాల సాధనలో భాగంగా జనసేన పార్టీ తరపున సేవా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు మురళీకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వర్, తాడిపత్రి ఇంచార్జ్ కడపల శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ఐటీ అధ్యక్షులు శ్యాంసుందర్, అనంతపురం నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, అనంతపురం జిల్లా కార్యదర్శి చొప్ప చంద్ర, పురుషోత్తం రెడ్డి, మెరుగు శ్రీనివాస్, పుట్టపర్తి ఐటీ కోఆర్డినేటర్ విష్ణువర్ధన్, ఉరవకొండ ఐటీ కోఆర్డినేటర్ సుదీర్, అనంతపురం జిల్లా ఐటీ విభాగం సభ్యులు గిరిప్రసాద్, లక్ష్మీనరసప్ప, నగర ప్రధాన కార్యదర్శి ధరాజ్ భాష, పాలగిరి చరణ్ తేజ, ఊటూరు జయకృష్ణ, భవాని నగర్ మంజునాథ్, తోట మోహన్, జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సూళ్లూరుపేటలో 51వ రోజు పవనన్న ప్రజాబాట

- భారత మాతకు స్వేచ్ఛను ప్రసాదించిన వారిలో అగ్రగణ్యులు మహాత్మా గాంధీజీ
- మహాత్మ గాంధీజి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం
- జనసేనపార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ ఉయ్యాల ప్రవీణ్



**సూళ్లూరుపేట, (జనస్వరం) :** భారత మాతకు స్వేచ్ఛను ప్రసాదించిన వారిలో అగ్రగణ్యుడు జాతిపతి మహాత్మా గాంధీ అని సూళ్లూరుపేట జనసేనపార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ ఉయ్యాల ప్రవీణ్ పేర్కొన్నారు. పవనన్న ప్రజాబాట 51వ రోజులో భాగంగా సూళ్లూరుపేట మండల పరిధిలోని కుదిరి గ్రామంలో ఆదివారం నిర్వహించారు. జాతిపిత మహాత్మ గాంధీజీ జయంతిని పరిస్కరించుకుని ఉయ్యాల ప్రవీణ్ పార్టీ నాయకులు, యువతతో కలిసి గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉయ్యాల ప్రవీణ్ మాట్లాడుతూ కృషితో మనుషులు రుషులవుతారు అనే మాటకు నిలువెత్తు నిదర్శనం మహాత్మా గాంధీజీ. 19వ శతాబ్దంలో ప్రపంచాన్ని ప్రభావితం చేసిన నాయకులలో అగ్రభాగాన గాంధీజీ నిలిచారంటే ఆయన నమ్మిన సిద్ధాంతం.. ఆచరించిన విధానం.. స్వేచ్ఛ.. స్వాతంత్ర్యాల కోసం ఆయన చేసిన అలుపెరగని పోరాటమేనన్నారు. అలాంటి మహా నాయకుడు మన దేశంలో జన్మించడం మనందరి పుణ్యమన్నారు. ఆయన ఎంచుకున్న సహాయనిరాకరణ, సత్యాగ్రహం ఈనాటికీ ఎన్నో పోరాటాలకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయి. మహాత్ముని జయంతి రోజైన అక్టోబర్ 2ను 'ప్రపంచ అహింసా దినోత్సవం'గా ఐక్యరాజ్య సమితి ప్రకటించిందంటే గాంధీజీ ప్రపంచంపై ఎంతటి బలమైన ముద్ర వేశారో మనకు అర్ధమవుతుందన్నారు. పవనన్న ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా కుదిరి గ్రామంలో పర్యటించి జనసేనపార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న జనసేన షణ్ముఖ వ్యూహాన్ని ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ జనసేనపార్టీని ఆధరించి పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కోరారు. పవనన్నతోనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు.

## పార్వతీపురంలో "నా సేన కోసం నా వంతు"



**పార్వతీపురం (జనస్వరం) :** "నా సేన కోసం నా వంతు" కార్యక్రమాన్ని పార్వతీపురం నియోజకవర్గం, బలిజిపేట మండల కేంద్రంలో జనసైనికులతో నిర్వహించారు. శ్రీ మహాత్మ గాంధీ విగ్రహానికి, జై జవాన్ జై కిసాన్ అంటూ స్వాతంత్ర్య సమరంలో తనదైన శైలిలో పోరాటం చేసిన లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు, మండల నాయ కులు గంట్యేడ స్వామి నాయుడు, పరుచూరి రమణ, ఉంగరాల నాగేశ్వరరావు, అక్కుం నాయుడు, సంతోష్, గన్నెర వాసు, వంశీ, త్రినాథ్, గోవింద్, సత్యం నాయుడు జనసైనికులు పాల్గొన్నారు.

## నారీస్వరం

# "కంచే చేనును మెసేస్తే" కాపాడేదెవరు?!

గ్రామాలు సొంత అవసరాలకోసం ఇతరులపై ఆధారపడకుండా, గణతంత్రంగా వ్యవహరించి స్వావలంబన సాధించాలి, గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుంది అని మహాత్మాగాంధీ గ్రామ స్వరాజ్యం గురించి చెప్పిన మాటలు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామ పంచాయతీల పరిస్థితి దానికి వ్యతిరేకంగా ఉంటున్నాయి.

నిజానికి గ్రామ పంచాయతీలలో సొంత ఆదాయ వనరులు చాలా తక్కువగా ఉంటాయి. ఆస్తిపన్ను, పంపు నీటి పన్ను, షాపుల అద్దె లాంటి వాటి ద్వారా మాత్రమే ఆదాయం వస్తుంది. దాదాపు 70% కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే నిధుల మీద ఆధారపడి గ్రామ పంచాయతీల నిర్వహణ ఉంటుంది. మేజర్ గ్రామ పంచాయతీలు తప్ప మైనర్ గ్రామ పంచాయతీలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధుల మీదనే ఆధారపడతాయి. రాష్ట్రం అందించే నిధుల్లో ముఖ్యంగా తలసరి గ్రాంటు, వృత్తిపన్ను, సీనరేజి నిధులు, గ్రామ పరిధిలో జరిగే ఆస్తుల క్రయ విక్రయాలపై రిజిస్ట్రేషన్ ఫీజుల ద్వారా లభించే ఆదాయంలో వాటా వంటివి ద్వారా పంచాయతీలకు ఆదాయం లభిస్తుంది.

"సాయిబు గారి సంపాదన బూబమ్మ గారి బురఖాలకు" అన్నట్లు ఉంది గ్రామ పంచాయతీల పరిస్థితి. వచ్చిన ఆదాయానికి తగ్గట్లుగా ఖర్చులు, గ్రామ పంచాయతీ నిధుల్లో 40శాతం పారిశుద్ధ్యం, రోడ్లు, డ్రెయినేజి నిర్వహణకు, సిబ్బంది వేతనాలకు 30శాతం, వీధి దీపాలు, తాగునీటి అవసరాలకు 30శాతం పోగా మిగిలేది శూన్యం. ఇక అభివృద్ధి అనే పదానికి చోటు ఉండటం లేదు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీలకు సగటున ఏడాదికి రూ.4 చొప్పున గ్రాంటుగా ఇస్తుంది అంటే ఉదాహరణకు మైనర్ గ్రామ పంచాయితీలో 5 వేల జనాభాఉంటే ఆ గ్రామానికి ఏడాదికి 20 వేల రూపాయలు గ్రాంటు లభిస్తుంది.

నిత్యం పంచాయితీల ద్వారా తీర్చే అత్యవసరమైన మంచినీటి సరఫరా కూడా సక్రమంగా నిర్వహించలేక రాష్ట్రంలోని 80 శాతం పంచాయతీలు తీవ్ర తాగునీటి ఎద్దడిని, కనీసం పారిశుధ్య సిబ్బందికి జీతాలు చెల్లించలేని స్థితికి చేరి పోయి సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. రాజ్యాంగం ప్రకారం పంచాయతీలకు చేరాల్సిన ఆర్థిక సంఘ నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇతర అవసరాలకు మళ్లించడమే ఈ విపత్కర పరిస్థితికి కారణం.

మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఖజానాకు మళ్లించుకోవడం వలన పంచాయతీలకు "సున్నా" మిగిలింది. కేటాయించిన నిధులు వినియోగించాల్సిన గ్రామ పంచాయతీలకు రాలేదు ఫలితంగా ఎన్నికైన సర్పంచులకు, వార్డు మెంబర్లకు క్షేత్రస్థాయిలో ప్రజలనుండి వ్యతిరేకత ఎదుర్కోవాల్సిన పరిస్థితి. 2019 జూన్ లో ఇలాంటి సంఘటనే జరిగింది రాష్ట్ర వ్యాపంగా సర్పంచ్‌లు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపట్టగా మళ్లించిన నిధులను గ్రామ పంచాయతీలకు జమ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. హామీ ఇచ్చి నాలుగు నెలలు పూర్తయినా ఆ హామీని రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చలేదు.

అధికారిక సమాచారం ప్రకారం 2019 జూన్‌లో 14వ ఆర్థిక సంఘం కేటాయించిన పంచాయితీ నిధులు 2,118.12 కోట్ల రూపాయలను, 2022 జనవరిలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.2,516.15 కోట్లలను అంటే మొత్తం 4,634.27 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభు త్వం ఇతర అవసరాలకు మళ్లించింది. ఎపి పంచాయతీ రాజ్ ఛాంబర్ చెప్తున్న లెక్కల ప్రకారం దారి మళ్లించిన సొమ్ము మొత్తం రూ.7,660 కోట్లు.

"నీరు పల్లమెరుగు నిజం ప్రభుత్వం ఎరుగు" అన్నట్లు తయారయ్యింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న నిర్వాకం. కేంద్ర ఇంధన శాఖ నుంచి 3,300 కోట్ల రూపాయలు అప్పు తెచ్చుకోవడానికే రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల చెందాల్సిన ఆర్థిక సంఘం నిధులను దారి మళ్లించింది అనేది సత్యం.

73, 74 రాజ్యాంగ సవరణల ప్రకారం స్థానిక సంస్థలను బలోపేతం చేసే దిశలో నిధుల కేటాయింపు జరగాలి కానీ దానికి భిన్నంగా కేటాయించే నిధులను పక్కదారి పట్టిస్తే స్థానిక సంస్థల మనుగడ ప్రశ్నార్థకమే.

ఆ మహాత్ముడు ఏ క్షణాన గ్రామ స్వరాజ్యం అని కలలు కన్నాడో, ఆ అంబేద్కరుడు ఏ ఆశయంతో రాజ్యాంగాన్ని పొందుపరిచాడో, నేటి దుష్ట పరిపాలక యంత్రాంగం అంతా కలిసి రెండింటినీ అథః పాతాళానికి తొక్కేసి పంచాయతీలను నిర్వీర్యం చేసేసింది. యజమాని స్థానంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు మొత్తాన్ని జ్యేష్ఠ పుత్రుడి స్థానంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వమే దోచేస్తుంటే పసిబిడ్డగా ఉన్న పంచాయతీలు ఎలా అభివృద్ధి చెందగలవు."కంచే చేనును మెసేస్తే" రక్షించేదెవ్వరు?

\- నారీస్వరం

# అక్రమ అరెస్టులతో ప్రశ్నించేతత్వాన్ని ఆపలేరు ?

### జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు



**పెనమలూరు, (జనస్వరం) :** జనసేన కార్యకర్తల అక్రమ అరెస్టులు అప్రజాస్వామికమని జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు అన్నారు. వైసీపీ ప్రభుత్వం జనసేన పార్టీని చూసి భయపడుతుందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వానికి ఓటేసినందుకు ప్రజలు బాధపడుతున్నారని ఆరోపించారు. పెనమలూరు మండలం గోసాల గ్రామంలో వైసీపీ నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వంలో పాల్గొన్న ఎమ్మెల్యే పార్థసారధిని నిలదీసినందుకు జనసేన కార్యకర్త అరుణ్ ను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు. స్టేషన్ జనసేన రాష్ట్ర కార్యదర్శి ఆమ్మిశెట్టి వాసు చేరుకున్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే అరెస్టు చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమంగా అరెస్టు చేసిన అరుణ్ ను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విడుదల చేయని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జనసేన నాయకులను చూస్తే వైసీపీ ప్రభుత్వం వెన్నులో వణుకు పుడుతుందన్నారు. 2024లో రాష్ట్ర ప్రభుత్వానికి ఓటు అనే ఆయుధంతో ప్రజలే బుద్ధి చెప్తారని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నేతలు పులి కామేశ్వరరావు, ముప్పా రాజా, బాయిన నాగరాజు, అనిల్, పలువురు జనసేన కార్యక ర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# పొన్నూరులో "నాసేన కోసం నా వంతు"

**పొన్నూరు, (జనస్వరం) :** పొన్నూరు నియోజకవర్గం చేబ్రోలు మండలం తోట్ల పాలెం గ్రామంలోని హరిజనవాడలో జనసేనపార్టీ గ్రామ అధ్యక్షుడు కారూరి పృథ్వి మాదిగ ఆధ్వర్యంలో జనసేనపార్టీ తలపెట్టిన "నాసేన కోసం నా వంతు" కార్యక్రమంలో భాగంగా జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్రానం మార్కండేయ బాబు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ తన కుటుంబం గురించి గానీ తన పిల్లల భవిష్యత్తు గురించి గానీ తన జీవితం గురించి గానీ ఆలోచించకుండా పార్టీ కోసం సమాజం కోసం అహర్నిశలు కష్టపడుతున్నారు. సినిమా నుంచి వచ్చిన డబ్బు కూడా పార్టీ కోసం రైతు భరోసా యాత్రల కోసం ఖర్చు పెడుతూ పార్టీని ముందుకు నడిపిస్తున్నారు అని ప్రసంగించారు. హరిజనవాడకు చెందిన ఎస్సీ ఎస్టీ నాయకులు మాట్లాడుతూ మేము పార్టీ కోసం పవన్ కళ్యాణ్ కోసం మన పార్టీ సిద్ధాంతాలలో ఒకటైన కులాలను కలుపుకొని పోయే ఆలోచన విధానం, మత ప్రస్తావన లేని రాజకీయం వంటి సిద్ధాంతాలు నచ్చి పార్టీ కోసం మా ఊరు కోసం ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీరాములు, జిల్లా సంయుక్త కార్యదర్శి మేకల రామయ్య, ఉపాధ్యక్షులు నారిశెట్టి కృష్ణయ్య, దొడ్డ వినయ్, నిస్సంకర రమేష్, ముద్దంగుల గోపి, గ్రామ అధ్యక్షుడు కారూరు పృథ్వి మాదిగ, గ్రామ యూత్ అధ్యక్షుడు చిలువూరు రవి, మాదిగ మండల కమిటీ మెంబర్ అందె నవీన్ మాల, కోటూరి మోహన రావు, చిల్లి వీరయ్య, చిలి వెంకటేశ్వర్లు, రాజువత్తి రమేష్, కాకుమాను అనిల్, కల్వరపు రంజిత్, కొల్లిపర ప్రశాంత్, కట్టవరపు సన్నీ, సందీప్ బోనాసి, బోనాసి బాలు, కటేవరపు పవన్, సౌపాటి దినేష్, పోలిశెట్టి సతీష్, పొట్లూరి పోతురాజు, న్యాపతి పవన్, కోటూరి రాజేంద్ర, కోటూరి రవీంద్ర, చిల్లి కాట్రాజు, సౌపాటి ప్రకాష్ రాహుల్, ఆనంద్ తదితర జనసేనపార్టీ నాయకులు, యువకులు, వీర మహిళలు పాల్గొన్నారు.



# రజక కాలనీ ముంపు ప్రాంతంలో పర్యటించిన అనంతపురం జనసేన నాయకులు



**అనంతపురం, (జనస్వరం) :** ఒక మోస్తారు వర్షానికే అనంతపురం నియోజకవర్గంలో సోమనాథ్ నగర్ లోని రజక కాలనీ నీట మునిగింది. రెండు రోజులుగా కనీసం అధికారుల పర్యవేక్షణ లేకుండా కాలనీవాసులు అయోమయ దీన పరిస్థితిలో బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ విషయం తెలిసి జనసేనపార్టీ పర్యవేక్షణలో అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి ఆధ్వర్యంలో నీట మునిగిన కాలనీవాసుల్ని పరామర్శించి, మీకు అండగా జనసేనపార్టీ ఉంది అని కాలనీవాసులలో మనోధైర్యాన్ని నింపి, మీ సమస్యలకు శాశ్వత పరిష్కారం కావాలంటే జనసేనపార్టీ అధికారంలోకి రావాలని జనసేనపార్టీ ఆవశ్యకతను తెలియజేసి, కాలనీ వాసులకు భరోసా కల్పించడం జరిగింది. తక్షణమే అనంత నగర కార్పొరేషన్ అధికారులు స్పందించి ముంపు ప్రాంతానికి గురైన రజక కాలనీ వాసుల్ని ఆదుకోవాలని జనసేనపార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి, అనంతపురం జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు మురళీకృష్ణ, లాయర్ మధు, నగర కార్యదర్శులు విశ్వనాథ్, రమణ, లాల్ స్వామి నగర సంయుక్త కార్యదర్శులు ఆకుల అశోక్, కార్యక్రమాల కమిటీ కార్యదర్శి సంతోష్, జనసేన నాయకులు పాలగిరి చరణ్ , మెరుగు శ్రీనివాసులు, భవాని నగర్ మంజునాథ్, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రేషన్ కార్డులను స్ప్లిట్ చేయకుండా పింఛన్లు తొలగించారు

**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేనపార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 145వ రోజున 49వ డివిజన్ ఈద్గామిట్ట మసీదు సెంటర్ ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ తిరిగి ప్రజాసమస్యల అధ్యయనం చేసి పరిష్కారం దిశగా పోరాడుతామని ప్రజలకు భరోసా కల్పించారు. కేతంరెడ్డి వినోద్ రెడ్డి వద్ద పలువురు మహిళలు మాట్లాడుతూ గతంలో తమకు సామాజిక పింఛన్లు వితంతు, వృద్ధాప్యం ఆధారంగా ఇచ్చేవారని, కానీ ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం రేషన్ కార్డుల్లో ఉండే కుటుంబసభ్యుల ఆధారంగా ఇస్తూ పింఛన్లు ఎత్తేసిందని ఆవేదన వెలిబుచ్చారు. కన్నకొడుకులు కూడు పెట్టని వారికి ప్రభుత్వం పింఛన్ రూపంలో కూడు పెడుతుంటే, జగన్ వచ్చి ఆ కూడుని కూడా లాగేసాడని పలువురు వాపోయారు. ఓ మహిళ మాట్లాడుతూ తమ కుమార్తెకు పెళ్ళి అయిందని, ఇటీవల గ్రామ సచివాలయంలో ఉద్యోగం వచ్చిందని, దాని వల్ల తమకు పింఛన్ ఆగిపోయిందని, రేషన్ కార్డులో కుమార్తె కుటుంబాన్ని స్ప్లిట్ చేయాలని ఎన్నిసార్లు సచివాలయం చుట్టూ తిరిగినా పని కావట్లేదని, జగన్ వచ్చి తమ ఆర్థిక భరోసాని దెబ్బతీసాడని వాపోయింది. సమస్యలన్నీ సావధానంగా విన్న కేతంరెడ్డి మాట్లాడుతూ ప్రజలందరి ఆశీస్సులతో కాబోయే ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారే అని, పవనన్న ప్రభుత్వంలో ఇలాంటి అడ్డగోలు నిబంధనలకు స్వస్తి చెప్పి పారదర్శకమైన పాలన అందించి అర్హులు అందరికీ న్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 19వ రోజు గిరిసేన జనసేన - జనం వద్దకు జనసేన

**వీరఘట్టం, (జనస్వరం) :** జనసేనపార్టీ ఆధ్వర్యంలో గిరిసేన జనసేన – జనం వద్దకు జనసేన 19వ రోజు కార్యక్రమం వీరఘట్టం మండలం కె.ఇచ్ఛాపురం గ్రామ పంచాయతీలో నిర్వహించడం జరిగింది. గిరిజనులు మాట్లాడుతూ నిత్యవసర సరుకులు నుండి విద్యుత్ బిల్లులు, మొదలుకుని, పెట్రోల్, డీజిల్, ఆర్టీసీ చార్జీలు వరకు అన్నింటి పైన కూడా అధిక చార్జీలు వసూలు చేసి సామాన్యుడిని దోచుకొని తింటున్నారని, పేద ప్రజలకు రేషన్ బియ్యం తప్ప మరేమీ ఇవ్వడం లేదని గిరిజన ప్రజలు జనసైనికులకు మొరపెట్టుకున్నారు.

# మానవత్వాన్ని చాటిన గుడివాడ పట్టణ జనసైనికులు

**గుడివాడ, (జనస్వరం) :** పట్టణ స్థానిక బస్టాండ్ సెంటర్లో భిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వృద్ధమాత అనారోగ్యంతో మరణించడంతో అక్కడ ఉన్న స్థానికులు గుడివాడ పట్టణ జనసైనికులకు తెలియజేయగా వెంటనే స్పందించిన జనసైనికులు పోలీసువారికి వివరాలు తెలియజేసి అంత్యక్రియలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ జనసేన నాయకులు మాచర్ల రామకృష్ణ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని నినాదంతో జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో గుడివాడ పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు చేసుకుంటూ అలాగే ఎంతోమంది అభాగ్యులు అనారోగ్యంతో చనిపోవడంతో ఆ మృతదేహాలను సాంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమనికి నాకు సహకరిస్తున్న నా మిత్రులకు నా టీం సభ్యులకు నా హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు. రక్త సంబంధం లేకున్నా, జీవించి ఉన్నప్పుడు పరిచయం లేకపోయినా ఏనాటి రుణ బంధమో ఒక కొడుకుగా బాధ్యత తీసుకుని ఆ అమ్మకు తమ సాంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు చేసి ఆత్మకి శాంతి చేకూరాలని భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ముస్లిం మైనిరిటి నాయకులు షేక్ కరీం, అయ్యప్ప, జగదీష్, సురేష్, అంజి, జనసైనికులు పాల్గొన్నారు.

జనస్వరం
అక్షరమే ఆయుధం
www.janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ – వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి
వాట్సాప్ / టెలిగ్రామ్ – 9642067900
జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..
phone pe / google pay
UPI id : janaswaram@ybl

# ఆర్ఆర్ పేట వాసుల పోరాటానికి అండగా జనసేనపార్టీ

**- సీఎం జగన్ ఇచ్చిన లిఖితపూర్వ హామీని నిలబెట్టుకోవాలి**

**- బాధితులకు అండగా నిలబడకుండా అహంకారంతో దీక్షకు సంఘీభావం తెలపకుండా వెళ్లిపోయిన వెల్లంపల్లి శ్రీనివాస్ ను ఏమనాలి ?**

**విజయవాడ, (జనస్వరం) :** పాత రాజరాజేశ్వరి పేటలో సుమారు 2000 కుటుంబాలకు రైల్వే అధికారులు మూడు నెలలుగా నోటీసులు జారీ చేస్తూ మూడు రోజుల కింద ముందుగా షాపులు ఖాళీ చేయాలని తదుపరి ఇల్లు ఖాళీ చేయిస్తామని దండోరా వేయిస్తున్న స్థానిక ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ ఇంతవరకు స్పందించకపోవడం దారుణమని బాధితులకు అండగా నిలబడకపోవడం దుర్మార్గమని 2021 విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో సీఎం జగన్మోహన్ రెడ్డి లిఖితపూర్వకంగా పాత ఆర్ఆర్ పేట వాసులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేసి రిజిస్ట్రేషన్ చేస్తామని రైల్వే వారికి విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25 ఎకరాల భూమిని అజిత్ సింగ్ నగర్ లో కేటాయిస్తామని చెప్పి ఓట్లు వేయించుకుని నేడు పాత ఆర్ఆర్ పేటలో రైల్వే అధికారులు నోటీసులు ఇచ్చి కేవలం నాలుగు రోజుల్లో ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తున్న అధికార పార్టీ కి చెందిన స్థానిక కార్పొరేటర్ గాని స్థానిక ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు గానీ కనీసం స్పందించకపోవడం దారుణమన్నారు. సోమవారం ఉదయం తొమ్మిది గంటలకు జనసేన



పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇంఛార్జ్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట స్థానిక అధ్యక్షులు పిల్లా వంశీ కలిసి ఉర్దూ స్కూల్ మహంకాళి రోడ్ తదితర ప్రాంతాలను సందర్శించి స్థానిక ప్రజలు రైల్వే పోలీస్ ఇచ్చే నోటీసులతో దండోరాలతో పడే ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. స్థానిక మహిళలు మహేష్ తో 40 సంవత్సరాల నుంచి ఇక్కడే నివాసం ఉంటున్నామని పన్నులు కరెంట్ బిల్లులు చెత్త పన్ను చెల్లిస్తున్నామని ఇక్కడ ఆస్తులుగా మార్చుకొన్ని ఇళ్ల స్థలాల్లో ఇల్లు కట్టుకొని అభివృద్ధి చేశామని ప్రతిసారి రైల్వే అధికారులు ఏదో రకంగా నోటీసులు జారీ చేస్తూ మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, కార్పొరేషన్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి ఇచ్చిన లేఖను చూసే వైఎస్ఆర్సిపికు ఓటు వేశామని కానీ ఇంతవరకు మాకు పట్టాలు మంజూరు చేసి రిజిస్ట్రేషన్ చేయించడంలో సీఎం మాట నిలబెట్టుకోలేకపోయారని వాలంటీర్లు కూడా వచ్చి మీకు పట్టాల మంజూరులో మీరు అర్హులు జాబితాలో ఉన్నారని, మెసేజ్లు కూడా పెట్టారని నేడు రైల్వే అధికారులు వచ్చి నోటీసులు జారీ చేస్తూ దండోరాలు వేయిస్తుంటే స్థానిక కార్పొరేటర్ గాని ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ గాని వాలంటీర్లు గాని కనీసం స్పందించలేదని వారి జాడే కనబడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆకస్మికంగా అర్ధరాత్రి పూట వచ్చి ఇల్లు తొలగిస్తే ఆత్మహత్య శరణ్యమని ఆవేదనను వారు తెలియజేశారు. తదుపరి 10:30 కు పాత ఆర్ఆర్ పేట ఇళ్ల పట్టాల బాధ్యత సంఘం బత్తుల.పాండు, జాఫర్.సాదిక్, ఖుర్షిడా, అజీజ్ ల అద్వర్యంలో నిర్వహించిన నిరసన దీక్షలో మహేష్ జనసేన పార్టీ నాయకులతో కలిసి పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ సీఎం జగన్ తక్షణమే స్పందించి పాత ఆర్ఆర్ పేట వాసులకు న్యాయం చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని, వీఎంసీ ఎన్నికలలో సీఎం జగన్ లిఖితపూర్వకంగా హామీ ఇచ్చారు. నేడు ఏమైందని? సీఎం బాధ్యత తీసుకోరా? అని స్థానిక ఎమ్మెల్యే, స్థానిక కార్పొరేటర్ లు బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తున్నారని, ఇదేనా మీరు అర్అర్ పేట ప్రజలకు చేసే న్యాయమని, దీక్షకు సంఘీభావం తెలపకుండా అహంకారంతో అర్అర్ పేట వచ్చి వాళ్ళ పార్టీ 10 మంది తో మాట్లాడి వెళ్లిపోయిన స్థానిక ఎమ్మెల్యే వెల్లంపల్లి.శ్రీనివాస్ ను ఏమనాలని, అరార్ పేట వాసులకు న్యాయం చేయడం అంటే ఇదేనా?అని అర్అర్ పేట వాసుల పోరాటానికి జనసేన పార్టీ అండగా నిలబడుతుందని, ఈ సమస్య పరిష్కారం కోసం హైకోర్టులో కేసు వేయడానికి అన్ని రకాలుగా సహకరిస్తామని మహేష్ హామీ ఇచ్చారు. అదేవిధంగా పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టిలో పెట్టి కేంద్ర పెద్దలతో మాట్లాడి ఈ ప్రాంత వాసుల ఇళ్ల పట్టాల సమస్యపై శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ 56 డివిజన్ అధ్యక్షులు పిల్లా. వంశీ నాయకులు అశోక్, షాహీనా, తమ్మారావు, బుట్ట.సాయి, పొట్నూరు. శ్రీనివాసరావు, బావిశెట్టి.శ్రీనివాస్, సోమి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురంలో జనసేన నాయకులు ఆత్మీయ సమావేశం

**అమలాపురం, (జనస్వరం) :** జనసేన పార్టీ ఐటీ విభాగం అమలాపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ పలచోళ్ళ వేణుగోపాలకృష్ణ ఆధ్వర్యంలో అమలాపురం నియోజకవర్గంలో క్రియాశీలక సభ్యత్వం చేసిన వాలంటీర్లు, ముఖ్య నాయకులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇంఛార్జ్ శెట్టిబత్తుల రాజబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రతి క్రియాశీలక సభ్యుడు జనసేనపార్టీ అస్త్ర యాప్ డౌన్లోడ్ చేసుకుని పార్టీ కార్యక్రమాలు వీక్షించే విధంగా చూడాలని, అదేవిధంగా నా సేన కోసం – నా వంతు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ ఐటి కోఆర్డినేటర్ పలుచోళ్ళ వేణు, జిల్లా కో–ఆర్డినేటర్ గాలిదేవర తామేష్ కోరారు. అగ్నికులక్షత్రియుల సమస్యలపై మంగళవారం 4వ తేదీ అమలాపురం గడియార స్తంభం నుండి కలెక్టరేట్ వరకు తలపెట్టిన నిరసన కార్యక్రమానికి వందలాదిగా అగ్నికుల క్షత్రియులు, జనసైనికులు, జనసేన పార్టీ నాయకులు, వీరమహిళలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా అగ్నికుల క్షత్రియుల సమస్యలపై ముద్రించిన కరపత్రాన్ని నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ఎంపీటీసీలు రాష్ట్ర, జిల్లా నాయకులు, వీర మహిళలు, క్రియాశీలక సభ్యత్వం నమోదు చేయించిన పలువురు వాలంటీర్లు పాల్గొన్నారు.

## బీడీ కార్మికుల జీవితాల్లో మార్పులు తెస్తాం : కేతంరెడ్డి వినోద్ రెడ్డి

**నెల్లూరు (జనస్వరం) :** సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 140వ రోజున 49వ డివిజన్ సంతపేటలోని సిరిచాపల వీధి ప్రాంతంలో నిర్వహించారు. ఇక్కడ ప్రతి ఇంటికీ తిరిగి ప్రజాసమస్యల అధ్యయనం చేసి పరిష్కారం దిశగా పోరాడుతామని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ నేడు పర్యటించిన ప్రాంతంలో అత్యధిక శాతం సిరిచాపలు అమ్ముకునే వారు, బీడీ కార్మికులు ఉన్నారన్నారు. బీడీలు చుట్టే మహిళల్ని పలుకరిస్తే వెయ్యి బీడీలు చుడితే 20 రూపాయలు ఇస్తారని, రోజుకి 2వేల వరకు బీడీలు చుట్టి 40 రూపాయలు సంపాదిస్తామని చెప్పారన్నారు. రోజంతా కష్టపడినా కనీస సంపాదన లేని వారి జీవితాలు గురించి మనసు చలించిందన్నారు. మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు ఏమవుతున్నాయని ప్రశ్నించారు. కష్టపడే



తత్వం ఉన్న ఇలాంటి మహిళలకు టైలరింగ్, కుట్లు, అల్లికలు వంటి వివిధ అంశాల్లో స్టైపెండ్ ఇచ్చి నేర్పించి స్వయం ఉపాధి పొందే మార్గాలు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వానికి ఎలాగో ఇటువంటి అంశాలపై చిత్తశుద్ధి లేదు కనుక, నెల్లూరు సిటీలో తాము వచ్చాక ఖచ్చితంగా ఈ పరిస్థితుల్లో మార్పులు తెస్తామని కేతంరెడ్డి వినోద్ రెడ్డి వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రియా సౌజన్య ఆధ్వర్యంలో "పవనన్న ప్రజాబాట"

**నిడదవోలు, (జనస్వరం) :** నిడదవోలు నియోజకవర్గం, మల్లేశ్వరం గ్రామంలో జనసేన పార్టీ రాష్ట్ర సెక్రెటరీ ప్రియ సౌజన్య ఆధ్వర్యంలో పవనన్న ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు.




ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో పరిపాలన అంధకారంలోకి వెళ్లిందని, సామాన్యుల జీవితాల్లో వెలుగులు రావాలంటే జనసేనపార్టీ అధికారంలోకి రావాలని పిలుపునిచ్చారు. రోజురోజుకీ నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, వైసీపీ నాయకులు ఆగడాలు పెచ్చుమీరుతున్నాయని త్వరలోనే వారి కి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. పవనన్న ప్రజాబాట ద్వారా జనసేనపార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తున్నామన్నారు. క్షేత్ర స్థాయిలో జనసేనపార్టీ బలోపేతం దిశగా అడుగులు వేస్తున్నామని, స్థానికుల సమస్యలను గుర్తించి, పరిష్కార దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన పెరవలి మండల జన సైనికులకు ధన్యవాదాలు తెలిపారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న మూడు కుటుంబాలకు ప్రియ సౌజన్య రూ. 3000 చొప్పున మూడు కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తాడేపల్లిగూడెం ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాసరావు, నిడదవోలు నియోజకవర్గంలో గెలిచిన ఎంపీటీసీలు ఇంద్రా గౌడ్, వీరమల్లు లక్ష్మీ బాలాజీ, కాకర్ల కరుణ, కోలా సీతయ్య నాయుడు, ఆకుల అనంత లక్ష్మీ, నిడదవోలు నాయకులు రంగా రమేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి సదా వెంకటేష్, పుష్పా, దిద్దే రాజు, ఎన్నార్, వినోద్ పాల్గొన్నారు.

## విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో జనంలోకి జనసేన



**విశాఖపట్నం (జనస్వరం) :** విశాఖ పశ్చిమ నియోజికవర్గ పారిశ్రామిక ప్రాంత 59వ వార్డు గణపతి నగర్లో జనంలోకి జనసేన అనే కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీజనల్ వ్యాధులతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడటంతో దోమల మందు పిచికారి చేయించి, ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అలాగే పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేనపార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన 59వ వార్డు జనసైనికులు లక్ష్మన్ అండ్ టీమ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దుంగ దేవన్ రాజ్, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో జనసైనికుల ఆత్మీయ సమావేశం



**శ్రీశైలం (జనస్వరం) :** శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరులో జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం జనసేన నాయకులు శ్రీరాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సాయి కార్తీక్ గౌడ్ విచ్చేశారు. జనసేన నాయకులు సాయి కార్తీక్ పార్టీ కార్యకర్తలతో, జనసైనికులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేసే విధంగా ముందుకు రావాలని దానికి తగ్గట్లుగా ప్రణాళికతో ముందుకు వెళ్దామన్నారు. రాబోయే రోజుల్లో శ్రీశైలం నియోజకవర్గలో జనసేన పార్టీని అడ్డాగా మార్చాలని జనసేన కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు మండల జనసైనికులు అరుణ్, సూరి, శ్యామ్, హబిబుల్ల, వెలుగోడు మండల జనసైనికులు శాలు భాష, వీర మహిళ సుకన్య, శ్రీశైలం మండల జనసైనికులు బుజ్జి, మహానంది మండల జనసైనికులు, రామయ్య, సురేంద్ర, అబ్రహమా తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన జనసైనికునికి అండగా జనసేన నాయకులు

**పూతలపట్టు (జనస్వరం) :** నియోజకవర్గం వేపనపల్లి గ్రామంలో ప్రభుత్వ పథకాలను అందడం లేదని, గడప గడప కార్యక్రమంలో ఎమ్మెల్యేను ప్రశ్నించినందుకు అక్రమంగా అరెస్టు చేసి 45 రోజుల పాటు రిమాండ్‌లో ఉంచారు. జనసైనికులకు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి తులసి ప్రసాద్, సియాటల్ వాషింగ్టన్ ఎన్నారై బృందం మూలింటి గురు భాస్కర్, గంగిపాముల భాస్కర్, నందకిషోర్, కిరణ్ ఉజ్జిన, నవీన్ మెట్టు, కిషోర్ బొబ్బర వారికి అండగా నిలవడానికి ముందుకు వచ్చారు. రూ.70 వేల ఆర్థిక సాయం అందజేశారు.జన సైనికులకు ప్రతినిత్యం అండగా నిలుస్తూ జన సైనికులకు మనోధైర్యాన్ని నింపుతున్న సియాటల్ షింగ్టన్ ప్రవాస ఆంధ్రులకు పూతలపట్టు జనసేన తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య, మండల అధ్యక్షులు బండారు మనోహర్, బి కుమార్, కె పురుషోత్తం, రాజశేఖర్, కోడి చంద్రయ్య, శీను, నాయకులు హరీష్, త్యాగరాజులు, ప్రభాకర్, వెంకటేష్, తులసి బాబు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## అనంతపురం జిల్లా జనసేన పార్టీ ఐటీ విభాగం సమావేశం



**అనంతపురం (జనస్వరం) :** రాష్ట్ర ఐటీ విభాగం సూచనల మేరకు అనంతపురం జిల్లా జనసేన ఐటి విభాగం సమావేశాన్ని జిల్లా కో ఆర్డినేటర్ పసల శ్యామ్ సుందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి హాజరై మార్గనిర్దేశం చేశారు. ప్రతి క్రియాశీలక సభ్యుడు అస్త్ర యాప్ డౌన్లోడ్ చేసుకుని పార్టీ కార్యక్రమాలు వీక్షించే విధంగా చూడాలని అదేవిధంగా నా సేన కోసం నా వంతు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐటి విభాగంని మరింత బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలను, రానున్న ఎన్నికలలో ఐటీ విభాగం దృష్టిసారించాల్సిన విషయాలపైన కూలంకషంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జయరామ్ రెడ్డి, అంకే ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శులు, నియోజకవర్గ ఇన్చార్జ్లు మరియు నియోజకవర్గ ఐటీ విభాగం కోఆర్డినేటర్లు విష్ణు వర్ధన్, సుధీర్, ఆయూబ్, సుబ్రమణ్యం, ప్రసాద్, సోమశేఖర్ పాల్గొన్నారు.

## అస్వస్థతకు గురైన భవాని భక్తులను పరామర్శ



**పాయకరావుపేట (జనస్వరం) :** మండలంలోని గోపాలపట్నం గ్రామంలో భవాని మాల వేసుకున్న భక్తులకు ఫుడ్ పాయిజన్ కావడంతో భవానిలతో వారి కుటుంబ సభ్యులతో సుమారు 35 మంది అస్వస్థతకు గురై తుని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న జనసేన పార్టీ సీనియర్ నాయకులు గెడ్డం బుజ్జి ఆయన అందుబాటులో లేకపోవడంతో జనసేన యువ నాయకులు గెడ్డం చైతన్యను పంపించారు. వారితో పాటు మరి కొంత మంది నాయకులు జనసైనికులు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు.

## పార్వతీపురం - చిన్నయవలస గ్రామంలో జనసేన జెండా ఆవిష్కరణ

**పార్వతీపురం (జనస్వరం) :** చిన్నయవలస గ్రామ యువత ఆధ్వర్యంలో, గ్రామ పర్యటన అనంతరం, ప్రజలందరి సమక్షంలో జనసేన జెండా ఆవిష్కరణ రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు చేతుల మీదుగా జరిగింది. చిన్నయవలస నాయకులు పద్మారావు, క్రిష్ణ, వెంకటరమణ మరియు జనసైనికులందరి ద్వారా ఆ గ్రామంలోని సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారం దిశగా కృషి చేస్తామని ప్రజలకు భరోసా కల్పించారు. ఆ గ్రామంలోని నిన్నటి పర్యటనలో 80 శాతం మంది ప్రజలు చైతన్యవంతులై, జనసేన పార్టీకి మద్దతు పలకడం మార్పుకు బలమైన నిదర్శనంగా చెప్పుకోవచ్చు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అల్లు రమేష్, గోవిందమ్మ, విశ్వేశ్వరరావు, సూర్యనారాయణ, శ్రీను, చిట్లి గణేష్, గౌరి శంకర్, శివ, కిషోర్, సాయి, సత్యనారాయణ, సంచాన గంగాధర్, రవి, అనంత్, శ్రీకర్, చిన్నారావ్, సతీష్, గణేష్, శ్యామ్, శంకర్, మణికంఠ, గార గౌరీచ జనసైనికులు పాల్గొన్నారు.



# అగ్నికుల క్షత్రియులకు జీవన భద్రత కల్పించాలి

### అమలాపురం జనసేన నాయకులు

**అమలాపురం, (జనస్వరం) :** అగ్నికుల క్షత్రియుల సమస్యలు పరిష్కరించాలంటూ అమలాపురం జనసేనపార్టీ ఇంఛార్జ్ శెట్టిబత్తుల రాజబాబు ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమలాపురం నియోజకవర్గంలో తరచు వరద ముంపునకు గురవుతున్న బోడసకుర్రు, రెబ్బనపల్లి, ఓడలరేవు, వాసాలతిప్ప తదితర అగ్నికులక్షత్రియులు నివసించే ప్రాంతాలలో శాశ్వత ప్రాతిపదికన వరద ముంపు నివారణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే తరచు వరదలకు గురవుతున్న అగ్నికుల క్షత్రియ ప్రాంతాలలో పక్కా ఇళ్ళు నిర్మించాలని వారు కోరారు. దానితోపాటు అర్హులైన వారు అందరికీ కూడా ఇళ్ళు నిర్మించాలని తెలిపారు. వరద నివారణకు, ఏటిగట్లు పటిష్టం చేయడం, రివిట్మెంట్లు, సముద్ర తీర ప్రాంత గ్రామాలలో ముంపు నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే ఓ.ఎన్.జి.సి, గెయిల్, కెయిర్న్, వేదాంతా వంటి ఆయిల్ సంస్థల వలన సముద్రజలాలు కలుషితమై, మత్స్య సంపద హరించుకు పోయి, జీవన భృతి కోల్పోతున్న అగ్నికుల క్షత్రియ కుటుంబాలకు, ఒక్కోకుటుంబా



నికి నెలకు 10 వేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించాలి. ఈ సందర్భంగా ప్రభుత్వానికి కొన్ని డిమాండ్లను తెలియజేశారు.

- సముద్రంలో వేట విరామం సమయంలో ప్రతీ అగ్నికులక్షత్రియ కుటుంబానికి నెలకు 10 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించాలి.
- మర పడవలు, ఇంజన్ నావలతో వేటకు వెళ్లి జీవనోపాధి కొనసాగించే వారికి డీజిల్ పై సబ్సిడీ ఇవ్వాలి.
- అగ్నికులక్షత్రియ యువతకు చేపల వేటలో ఆధునిక నైపుణ్యతలో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించాలి.
- ప్రతీ అగ్నికులక్షత్రియ గ్రామానికి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలి.
- అగ్నికుల క్షత్రియుల విద్యాభివృద్ధికి రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలి.
- ఇన్ ల్యాండ్ ఫిషర్ మేన్ కో-ఆపరేటివ్ సొసైటీలు పునరుద్ధరించి, గ్రామాలలో చెరువులు, కాలువలు, గుంటలలో మత్స్య సంపద వేటకు అగ్నికుల క్షత్రియులకు పూర్తిస్థాయిలో హక్కులు కల్పించాలి.
- ఓ.ఎన్.జి.సి, గెయిల్,కెయిర్న్ వేదాంతా వంటి ఆయిల్ ఉత్పత్తి చేసే సంస్థలు ఉత్పత్తి చేసే ప్రాంతాలలోని స్థానిక యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.

ఈ సందర్భంగా అగ్నికులక్షత్రియుల జీవన భద్రత కోసం జనసేనపార్టీ ఆధ్వర్యంలో గడియారస్థంభం సెంటర్ నుండి డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్, పిఏసి సభ్యులు పంతం నానాజీ, మత్యకర అభ్యునతి కమిటీ చర్మన్ బొమ్మిడి నాయకర్, రాజానగరం ఇంచార్జ్ మేడా గురు దత్త ప్రసాద్, పెద్దాపురం ఇంచార్జ్ తుమ్మల బాబు, అమలాపురం ఇంచార్జి శెట్టిబత్తుల రాజబాబు కలిసి కలెక్టర్ కి విజ్ఞాపనపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, జనసేనపార్టీ నాయకులు, వీర మహిళలు, జనసైనికులు, అగ్నికుల క్షత్రియులు పాల్గొన్నారు.

## విద్యుత్ వృథా కాకుండా చర్యలు చేపట్టండి



**ఆత్మకూరు, (జనస్వరం) :** జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ని ముఖ్యమంత్రి చేయాలన్న దృఢ సంకల్పంతో ప్రజల ఆశీర్వాదంతో కొనసాగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 21వ రోజుకు చేరుకుంది. జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని స్థానిక ఎమ్మార్వో కార్యాలయ ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఆత్మకూరు జనసేనపార్టీ తర పున నివాళులర్పించారు. పవనన్న ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా ఆత్మ కూరు మున్సిపల్ పరిధిలోని జగన్నాథరావు పేటలో పర్యటించి అక్కడి ప్రజల ఇబ్బందులను తెలుసుకొని జనసేన పార్టీ తరఫున తన వంతు కృషి చేస్తానని ఆత్మకూరు నియోజకవర్గ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ భరోసా ఇచ్చారు. పవనన్న ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలో ఇప్పటివరకు వెంకట్రావుపల్లి, శాంతి నగరం, నర్సాపురం, జాలయ్య నగరం, ముస్తాపురం, నెల్లూరు పాలెం, పేరారెడ్డి పల్లి, బీ.సీ. కాలనీ, వీవర్స్ కాలనీ, టెంకాయ తోపు, తూర్పు వీధి, జే.ఆర్ పేట తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ప్రతి ప్రాంతంలో పట్టబగులు వీరు దీపాలు వెలుగుతుండడం గమనించినట్లు తెలిపారు. ఈ విధంగా జరుగుతున్న అనవసరపు విద్యుత్ వినియోగాన్ని తగ్గించాలని జనసేన పార్టీ అధికారులను కోరారు. మున్సిపల్ పరిధిలో అనేక సమస్యలు ఉన్నాయని, ప్రజలు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారని శ్రీధర్ తెలిపారు. సకల సౌకర్యాలతో ఆత్మకూరు మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలంటే ప్రజలందరూ జనసేనపార్టీకి ఓటు వేసి పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు జనసేనపార్టీ నాయకులు వంశీ, చంద్ర, పవన్, తిరుమల, నాగరాజు,అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## 14వ రోజు గిరిసేన జనసేన - జనం వద్దకు జనసేన



**పాలకొండ (జనస్వరం) :** గిరి సేన జనసేన - జనం వద్దకు జనసేన 14వ రోజు కార్యక్రమంలో భాగంగా పెద్దూరు గిరిజన గ్రామంలో పర్యటిం చిన వీరఘట్టం మండలం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులు పర్యటించారు. జనవాణి - జనసేన భరోసా కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను పవన్ కళ్యాణ్ తెలుసుకునే విధానం, సమస్యల పట్ల స్పందిస్తున్న పద్ధతి ఆంధ్ర రాష్ట్ర ప్రజలను మంత్రముగ్ధులను చేస్తుందని, ప్రజలకు జనసేన భరోసాగా నిలుస్తోందని మత్సపుండరీకం అన్నారు. ఇప్పుడు ఉన్న ముఖ్యమంత్రి గెలిచే వరకు ముద్దులు పెట్టి గెలిచినాక పన్నులతో గుద్దేసి బస్సు ఛార్జీలు, నిత్యవసర వస్తువుల ధరలు పెంచేసి మూడేళ్ల పాలనలో మాలాంటి వారికి ముచ్చెమటలు పట్టిస్తున్నడు అని గిరిజనప్రజలు అంటు, తమ ప్రధాన సమస్యలు వివరించారు. అనంతరం జనసేన జాని మాట్లాడుతూ ప్రజల కోసం పోరాడుతు, ప్రజల పక్షాన నిలబడిన నాయకుడు పవన్ కళ్యాణ్. అటువంటి వ్యక్తిని ముఖ్యమంత్రిని చేద్దామన్నారు. దత్తి గోపాలకృష్ణ మాట్లాడుతూ ఉచిత గ్యాస్, మహిళకు 33 శాతం రిజర్వేషన్, ఎల్.కే.జీ నుండి పీజీ ఉచిత విద్య అందించనున్నారు. రాబోయే ఎన్నికల్లో కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు పవన్ కళ్యాణ్కి మద్దతు పలకడం ఖాయం - జనసేన విజయకేతనం తథ్యమని కర్ణేన సాయి పవన్ ఆశాభావం వ్యక్తం చేశారు. గిరిసేన జనసేన - జనం వద్ద కు జనసేన కార్యక్రమం ద్వారా విశేష స్పందన ప్రజల నుండి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన క్రియాశీలక సభ్యులు బి.పి.నాయుడు, వావిలపల్లి నాగభూషన్, కంటు మురళి, గుమ్మడి సుధాకర్, దూసి ప్రణీత్, సొండి సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలంటే జనసేన అధికారంలోకి రావాలి

### నలిశెట్టి శ్రీధర్

**ఆత్మకూరు (జనస్వరం) :** పవన్ కళ్యాణ్ని ముఖ్యమంత్రి చేయాలన్న దృఢ సంకల్పంతో, ప్రజల ఆశీర్వాదంతో కొనసాగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం, 22వ రోజుకు చేరుకుంది. పవనన్న ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని, జగన్నాథరావు పేటలో పర్యటించి అక్కడి ప్రజల ఇబ్బందులను తెలుసుకొని జనసేన పార్టీ తరఫున తన వంతు కృషి చేస్తానని ఆత్మకూరు నియోజకవర్గ ఇన్చార్జ్



నలిశెట్టి శ్రీధర్ భరోసా ఇచ్చారు. పవనన్న ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలో ఇప్పటివరకు వెంకట్రావుపల్లి, శాంతి నగరం, నర్సాపురం, జాలయ్య నగరం, ముస్తాపురం, నెల్లూరు పాలెం, పేరారెడ్డి పల్లి, బీ.సీ. కాలనీ, వీవర్స్ కాలనీ, టెంకాయ తోపు, తూర్పు వీధి, జే.ఆర్ పేట తదితర ప్రాంతాల్లో పర్యటించారు. మున్సిపల్ పరిధిలో అనేక సమస్యలు ఉన్నాయని, ప్రజలు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సందర్భంగా శ్రీధర్ తెలిపారు. సకల సౌకర్యాలతో, ఆత్మకూరు మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలంటే ప్రజలందరూ జనసేన పార్టీకి ఓటు వేసి పవన్ కళ్యాణ్ని ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు జనసేన పార్టీ నాయకులు వంశీ, చంద్ర, పవన్, భాను, ఆనంద్, అనిల్, హజరత్ తదితరులు పాల్గొన్నారు.

# దుల్హన్ పథకానికి లక్ష రూపాయలు ఇస్తామన్న హామీ ఏమైంది?

**- వైఎస్ఆర్ పెళ్ళి కానుక ప్రభుత్వ వెబ్ సైట్ లో దుల్హన్ సాయం 50వేల రూపాయలే చూపెడుతోంది**

**- గతంలో ఎన్నడూ లేనన్ని అడ్డగోలు నిబంధనలు**

**- ఉర్దూ ట్రాన్స్ లేటర్ పోస్టులను కూడా వదలకుండా వైసీపీ ప్రభుత్వం ముస్లింలకు తీరని ద్రోహం చేస్తోంది**

**- పవనన్న ప్రజాబాటలో జనసేనపార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి**



**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేనపార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 143వ రోజున 49వ డివిజన్ ఈద్గామిట్ట ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ తిరిగి ప్రజాసమస్యల అధ్యయనం చేసి పరిష్కారం దిశగా పోరాడుతామని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ముస్లిం మైనారిటీ సోదరులు ఎక్కువగా నివసిస్తున్నారని, వైసీపీ ప్రభుత్వం వల్ల తమకు కలుగుతున్న ఇబ్బందులను ప్రతి ఇంట్లోనూ వివరిస్తున్నారని అన్నారు. ఎన్నికల ముందు దుల్హన్ పథకానికి రూ.50 వేల నుండి 1 లక్ష రూపాయలు చేసి వైఎస్ఆర్ దుల్హన్ అని పేరు పెడతామని ఆనాడు జగన్ రెడ్డి మాట ఇచ్చారని, కానీ ఎన్నికలు ముగిశాక మాట తప్పి మడమ తిప్పి పథకాన్నే ఎత్తేసారని, తీరా హైకోర్టు మొట్టికాయలు వేస్తే ఈ అక్టోబర్ 1 నుండి పథకాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారని, తీరా ఇప్పుడు చూస్తే ప్రభుత్వ వెబ్ సైట్లో ఈ పథకానికి కానుక 1 లక్ష రూపాయలు కాకుండా 50 వేల రూపాయలే చూపిస్తోందని, అది కూడా గతంలో ఎప్పుడు లేనన్ని నిబంధనలు ఇప్పుడు పుట్టుకొచ్చాయని, సీఎం జగన్ రెడ్డికి ముస్లింల సంక్షేమం పట్ల చిత్తశుద్ధే లేదని, తామంతా మోసపోయామని పలువురు కేతంరెడ్డి ఎదుట వాపోయారు. ఉర్దూని రెండో అధికారిక భాష చేసిన ప్రభుత్వం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో, గ్రామ, వార్డు సచివాలయాల్లో ట్రాన్స్ లేటర్ పోస్టులను ముస్లిం మైనారిటీ సోదరులకు కల్పించాలని కానీ అటువంటి చర్యలే చేపట్టకుండా వైసీపీ ప్రభుత్వం ముస్లింలకు పూర్తిగా ద్రోహం చేస్తోందని కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ప్రజలందరి ఆశీస్సులతో కాబోయే ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని, పవనన్న ప్రభుత్వంలో ముస్లిం మైనారిటీలు సమగ్ర అభివృద్ధి సాధించే విధంగా పరిపాలన ఉంటుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామీణ ప్రాంతాల్లోని రహదారులకు మోక్షం కలిగేది ఎప్పుడు?

**వీరఘట్టం, (జనస్వరం) :** పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ నియోజకవర్గం, వీరఘట్టం మండలం జనసేన పార్టీ ఆధ్వర్యంలో 17వ రోజు గిరిసేన జనసేన – జనం వద్దకు జనసేన కార్యక్రమంలో భాగంగా గిరిజన ప్రాంతాలకు, వివిధ గ్రామాలకు వెళ్ళు రహదారులను వీరఘట్టం జనసైనికులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజన్న రాజ్యంలో రహదారులు ఏవి? రోడ్లు రిపేర్ చేయండి సీఎం సారు, మా ఊరికి దారేది ఎమ్మెల్యే సార్, ఎంపీపీ గ్రామనికి వేల్లె రహదారి అధ్వాన్నంగా ఉంది, నియోజకవర్గ ఎమ్మెల్యే, ఎంపీ నిధుల ఏమి అవుతున్నాయని అంటూ వీరఘట్టం జనసేనపార్టీ నాయకులు ప్రశ్నించారు. పాలకొండ నియోజకవర్గ పరిధిలోని రోడ్ల మీద గుంతలు స్టేట్ హైవే కావచ్చు, జిల్లా కేంద్రానికి కలిపే దారులు కావచ్చు, గ్రామాలకు, గూడలకు వెల్లు రోడ్లు కావచ్చు, వీధిలో రోడ్లు కూడా గోతులుమయంగా ఉందని తెలిపారు. ఎక్కడ చూసినా గోతులు గోతులు ఇది ఒక గోతుల ఆంధ్రప్రదేశ్ గావుంది. వీరఘట్టం మండల కేంద్ర నుండి వివిధ గిరిజన గ్రామాలకు వెల్లు రహదారులు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి అని, కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే పీఎం సడక్ యోజన నిధులు ఏమి అయ్యాయని మత్స పుండరీకం ప్రశ్నించారు? జనసేన జాని మాట్లాడుతు ప్రతి మీటరు మీటరకు గోతులు ఉన్నాయి. ప్రజల బతుకు భారమైపోతుంది.

ఈ గుంతల వల్ల యాక్సిడెంట్లు అవుతున్నాయి. ప్రజల ఆరోగ్య పరిస్థితి పాడవుతుందని ప్రాణా లు పోతున్నా కానీ వైసీపీ ప్రభుత్వం గాఢ నిద్రలో ఉంటూ పాలన చేస్తున్నారు. పాలకొండ నియోజకవర్గ పరిధిలోని రహదారులకు గోతులు పూడ్చి రోడ్లను బాగుచేయాలని జనసేనపార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నేన సాయి పవన్, జరజాపు రాజు, బోమ్మాలి వినోద్, సొండి సుమన్, సొండి అమల, దూసి ప్రణీత్, తదితరులు పాల్గొన్నారు.

## పాలకొండ నియోజకవర్గంలో 15వ రోజు గిరిసేన జనసేన - జనం వద్దకు జనసేన

**పాలకొండ, (జనస్వరం) :** పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గం వీరఘట్టం మండలం సింధునగర్ గ్రామంలో గిరిజన ప్రజలను కలిసిన వీరఘట్టం జనసేనపార్టీ నాయకులు గిరిసేన జనసేన – జనం వద్దకు జనసేన కార్యక్రమంలో ద్వారా ప్రజల దగ్గరకు వెళ్ళి గ్రామంలోని ప్రధాన సమస్యలు అడిగారు. ఈ సందర్భంగా గిరిజన పెద్దలు మాట్లాడుతూ మా గ్రామానికి పంచాయతీ, సచివాలయం 15కిలోమీటర్లు దూరం, మా గ్రామానికి దగ్గరగా ఉన్న పంచాయతీ ములలంకలో విలీనం చేస్తే బాగుంటుందని, తాగునీటి సమస్య ఉంది, రేషన్ బియ్యం మాత్రమే ఇస్తున్నారు, నిత్యావసర వస్తువుల ధరలు అధికంగా ఉన్నాయని వాపోయారు. ఈ సందర్భంగా మత్స పుండరీకం మాట్లాడుతూ రేషన్ కి బదులు మీ బ్యాంక్ అకౌంట్ లో 2500 నుండి 3500 రూపాయలు వేస్తారు, పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రజావాణి ద్వారా సమస్యలు ప్రభుత్వం అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. జనసేన జాని మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేపట్టిన రైతు భరోసా యాత్ర ద్వారా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 3000 మంది కౌలు రైతులు చనిపోయారని, వాళ్ల కుటుంబాలను పవన్ కళ్యాణ్ నేరుగా పరామర్శించి ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయలు చెప్పున 30 కోట్లు




రూపాయలు అందిస్తున్నారు. అలాంటి నాయకుడిని ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దత్తి గోపాలకృష్ణ మాట్లాడుతూ జనసేన పార్టీ గురించి వివరించి వాళ్లకు అవగాహన కల్పించారు. అలాగే వృద్దులతో మాట్లాడుతూ సామాన్య ప్రజలకు న్యాయం జరగాలంటే పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలన్నారు. గిరిసేన జనసేన – జనం వద్దకు జనసేన కొండల్లో, కొనల్లో జీవిస్తున్న మాకు, మా ఊరి సమస్యలు గురించి తెలుసుకోడానికి వచ్చిన ఏకైక పార్టీ జనసేన పార్టీ అని సింధు నగర్ గిరిజన ప్రజలు జనసైనికులతో అన్నారు. కర్ణేన సాయి పవన్ మాట్లాడుతూ గ్రామ ప్రజలలో జనసేన పార్టీ పట్ల అపూర్వ ఆదరణ ఉందని, ప్రజలు ప్రస్తుత ప్రభుత్వ పాలన బాగోలేదని అసహనం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రియాశీలక సభ్యులు బి.పి.నాయుడు, అన్ను రామకృష్ణ, వావిలిపల్లి నాగభూషన్, దూసి ప్రణీత్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వోద్యోగులకు దసరాకి జీతాలు కూడా వేయలేని దౌర్భాగ్య స్థితిలో వైసీపీ ప్రభుత్వం

**- హిందువుల ప్రధాన పండుగల్లో దసరా ముఖ్యమైనది.**

**- సాధారణంగా గ్రేడ్ 4 ఉద్యోగులు దసరా పండుగ బోనస్ ని ప్రభుత్వం నుండి ఆశిస్తారు.**

**- కానీ వైసీపీ ప్రభుత్వంలో జీతంకూడా పడకపోవడంలో కొత్తబట్టలు కూడా కొనలేని స్థితిలో పండుగ ఆనందాలకు దూరమవుతున్నారు.**

**- పవనన్న ప్రజాబాటలో జనసేనపార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి**

**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేనపార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 141వ రోజున 49వ డివిజన్ సంతపేటలోని గోపీ టీ సెంటర్ డౌన్ ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ తిరిగి ప్రజాసమస్యల అధ్యయనం చేసి పరిష్కారం దిశగా పోరాడుతామని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ సాధారణంగా దసరా పండుగ అంటే ప్రభుత్వ శాఖల్లో పని చేసే గ్రేడ్ 4 ఉద్యోగులు పండుగ బోనస్ కోసం చూస్తారని, కానీ ఈ వైసీపీ ప్రభుత్వంలో



జీతం కోసం ఎదురు చూసే దౌర్భాగ్య పరిస్థితులు ఏర్పడ్డాయని కేతంరెడ్డి దుయ్యబట్టారు. అక్టోబర్ 5న దసరా పండుగ అయితే అక్టోబర్ 1 నుండి 4 తేదీల లోపు జీతాలు పడతాయని ఉద్యోగులు భావించారని, కానీ ఇప్ప టికి కూడా ఆ ఊసే లేదని, ఉద్యోగులు జీతం పడిందనే మెసేజ్ కోసం తమ సెల్ ఫోన్ లను కళ్ళు కాయలు కాసేలా చూస్తున్నారన్నారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పరిస్థితి అయితే మరింత ఘోరంగా తయా రైందన్నారు. హిందువుల ప్రధాన పండుగల్లో దసరా ఒకటని, ఇంటిళ్ళపాది కొత్త బట్టలు కొనుక్కుని ఆనం దంగా జరుపుకునే వేడుక అని, కానీ ఈ అసమర్ధ వైసీపీ ప్రభుత్వం కారణంగా ఆ ఆనందాలు అనేక ఇళ్ళలో దూరమవుతున్నాయన్నారు. రాష్ట్రంలో ఇలాంటి దౌర్భా గ్య పరిస్థితులు ఉన్నాయి కాబట్టే ప్రజలందరూ ప్రభుత్వ మార్పు కోసం చూస్తున్నారని, ఎన్నికలు ఎప్పుడు జరి గినా కాబోయే ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారే అని, పవనన్న ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉండేలా పాలనా విధానం ఉంటుందని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దొర్నిపాడు మండలంలో జనసేనలోకి భారీ చేరికలు

**- వైసీపీకి భారీ షాక్, వైసీపీ నుండి 100 కుటుంబాలు జనసేనలో చేరిక**

**- టీడీపీ నుండి 50 కుటుంబాలు జనసేనలో చేరిక**



**దొర్నిపాడు, (జనస్వరం) :** ఆళ్ళగడ్డ నియోజకవర్గం, దొర్నిపాడు మండలం, క్రిష్టిపాడు గ్రామం వైసీపీకి చెందిన వార్డు మెంబర్ గా గెలుపొందిన కట్టుబడి మహబూబ్ దౌల జనసేన పార్టీలో చేరారు. అలాగే వైసీపీకి చెందిన 100 కుటుంబాలు, టిడిపికి చెందిన 50 కుటుంబాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సోదరుల కుటుంబాలు జనసేనపార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి ఆళ్ళగడ్డ జనసేన నాయకులు మైలేరి మల్లయ్య సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. అనంతరం మైలేరి మల్లయ్య మీడియాతో మాట్లాడుతూ జనసేనపార్టీలో చేరిన సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. మార్పు కోసం మీ అందరూ జనసేనపార్టీలో చేరడాన్ని ఆళ్ళగడ్డ రాజకీయాలలో మార్పు కోరుతున్నారు. అన్నదానికి నిదర్శనం ఇంత మంది జనసేనపార్టీలో చేరడమే అని తెలియజేశారు. జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆత్మహత్య చేసుకున్న అటువంటి కౌలు రైతు కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి లక్ష రూపాయలు అందించారని, ప్రజా సమస్యల మీద అలుపెరగని పోరాటం చేస్తున్నారని, నీతి, నిజాయితీ నిబద్ధత గల నాయకుడు వెంట ఆళ్లగడ్డ నియోజకవర్గం ప్రజలు నడవాలని కొత్తతరం చదువుకున్న యువత, పెద్దలు, బడుగు, బలహీన వర్గాల రాజ్యాధికారమే దిశగా పని చేస్తున్నటువంటి జనసేన పార్టీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో వైసీపీ టిడిపి పార్టీల నుండి భారీ చేరికలు ఉంటాయని తెలియజేశారు. జనసేనపార్టీలో చేరిన ప్రతి కుటుంబానికి జనసేనపార్టీ, పవన్ కళ్యాణ్, నేను అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షబ్బీర్ బాషా, నీలి వెంకటేశ్వర్లు, సిల్ల సీలయ్య, బండి సుబ్బయ్య, పగడాల నాగరాజు, దురువేసుల కృష్ణ, చాకలి నరసింహ, దురువేసుల ప్రతాప్, మునిగింస నన్నేబై, తిరుపెంగళ్ల ఓబుళపతి, పెద్ద ఓబుళపతి, మద్దిలేటి యాదవ్, తులసి, తిమ్మరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన వ్యక్తికి ఆర్థిక సాయం



**చంద్రగిరి, (జనస్వరం) :** చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలంలోని మంగినాయనపల్లి గ్రామంలో ఎన్.శివకుమార్ అనే ఒక వ్యక్తి చెట్టుపై నుండి పడి గాయపడ్డాడు. వారి కుటుంబాన్ని ఈరోజు జనసేనపార్టీ తరపున సంద ర్శించి అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో జనసేనపార్టీ తరపున డీఎంసీ హెల్పి ంగ్ హ్యాండ్స్ తరపున రూ.8000లు ఆర్థిక సహాయం (డీఎంసీ హెల్పింగ్ హ్యాండ్స్ తరపున 5000, పాకాల మండల అధ్యక్షులు గురునాథ్ తలారి 2000, పాకాల మండల ఉపాధ్యక్షులు బీ.దినేష్ 1000)అందజేసి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎం. నాసీర్, పాకాల మండల అధ్యక్షులు గురునాథ్ తలారి, పాకాల మండల ఉపాధ్యక్షులు బీ.దినేష్, ఐరాల మండల ప్రధాన కార్యదర్శి వాసు రాయల్, జనసేన నాయకులు చందభాషా, మస్తాన్, పాకాల మండల కార్యదర్సులు భాను, రూపేష్, నాగేంద్ర, విజయ్, అసిఫ్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో 24వ రోజు పవనన్న ప్రజాబాట



**ఆత్మకూరు, (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రి చేయాలన్న దృఢ సంకల్పంతో ప్రజల ఆశీర్వాదంతో కొనసాగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 24వ రోజుకు చేరుకుంది. పవనన్న ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని జగన్నాథరావుపేటలో పర్యటించి అక్కడి ప్రజల ఇబ్బందులను తెలుసుకొని జనసేనపార్టీ తరఫున తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గ ఇంఛార్జ్ నలి శెట్టి శ్రీధర్ భరోసా ఇవ్వడం జరిగింది. మున్సిపల్ పరిధిలో అనేక సమస్యలు ఉన్నాయని, ప్రజలు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సందర్భంగా శ్రీధర్ తెలిపారు. సకల సౌకర్యాలతో ఆత్మకూరు మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలంటే ప్రజలందరూ జనసేనపార్టీకి ఓటు వేసి పవన్ కళ్యాణ్ని ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు జనసేనపార్టీ నాయకులు వంశీ, చంద్ర, నాగరాజ, మదన్, పవన్, హజరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లు కోల్పోయిన బాధితుడికి అండగా నిలిచిన నాగర్ కర్నూల్ జనసేన నాయకులు



**నాగర్ కర్నూల్, (జనస్వరం) :** నాగర్ కర్నూల్ జిల్లా, తిమ్మాజ్ పెట్ మండలం, పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి భీమయ్య ఇల్లు భారీ వర్షాలు వల్ల కూలిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న జనసైనికులు జనసేనపార్టీ తెలంగాణ రాష్ట్ర యువజన అధ్యక్షులు, నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ లక్ష్మణ్ గౌడ్‌కు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా పోతిరెడ్డిపల్లి గ్రామ జనసైనికులతో కలిసి కూలిపోయిన నివాసాన్ని సందర్శించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా కూలిపోయిన ఆ నివాసాన్ని ఒక రెండు గదుల రేకుల ఇల్లు నిర్మించి ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోతిరెడ్డిపల్లి జనసైనికులు విజయ భాస్కర్ గౌడ్, ఎడ్ల శివుడు, ఎడ్ల ప్రసాద్, ఎస్.కె అల్తాఫ్, పవన్, పి శివ, టి బాలకృష్ణారెడ్డి, ఎం శ్రీకాంత్, బి ఆదిమోహన్, ఆవుల రాములు, జీవన్ కుమార్, వి గోపి తదితరులు పాల్గొన్నారు.

## దళిత వాసులకు స్మశాన వాటికను నిర్మించాలి

### జనసేన నాయకులు యుగంధర్ పొన్న



**గంగాధర నెల్లూరు, (జనస్వరం) :** ఎస్ఆర్ పురం మండలములో జనసేన నాయకులు యుగంధర్ పొన్న ఆధ్వర్యంలో చేపట్టిన నా సేన కోసం నా వంతు కార్యక్రమంలో భాగంగా గ్రామ సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పొన్న మాట్లాడుతూ పిల్లారి కుప్పం దళిత వాసులకు ఇబ్బందులు లేని స్మశాన వాటికను నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే దళిత గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలును పట్టించుకోరా? ఏళ్ల తరబడి ఇలా ఎందుకు జరుగుతోంది? అవి గ్రామాలు కావా? అక్కడి వాళ్ళు మనుషులు కారా? వర్ణ వివక్షత ఏమైనా చూపిస్తున్నారా? అని మండిపడ్డారు. మండల తహసీల్దార్ వెంటనే స్పందించి స్మశాన వాటికను సర్వే చేసి, హద్దులు చూపించి పిల్లారి కుప్పం గ్రామ ప్రజలకు ఉన్న ఇబ్బందులను తొలగించాలని జనసేనపార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని లేదంటే మండల కేంద్రంలో జనసేన ఆధ్వర్యంలో మహా ధర్నా చేస్తాము అని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసైనికులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉంగుటూరులో జనంలోకి - జనసేన

**ఉంగుటూరు, (జనస్వరం) :** ఉంగుటూరు నియోజకవర్గంలోని భీమడోలు మండలం మూడో రోజు జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొండ్రుపాడు, దుద్దేపూడి గ్రామాలలో పెద్దలను కలిసి పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరించారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో నిజాయితీపరుడు నిబద్దత కలిగిన పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రి చేయాలని ఉంగుటూరు నియోజకవర్గం జనసేనపార్టీ ఇంచార్జ్ పత్సమట్ల ధర్మరాజు కోరారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు నియోజకవర్గం జనసేన నాయకులు, జనసేన వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.



## జిల్లా అధికారులందరూ వైఎస్సార్సీపీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఏజెంట్లుగా మారారు

- ప్రజలకు బురదనీరు ఇస్తూ మీరు ఉత్సవాలు జరుపుకుంటారా?
- ప్రభుత్వమే వందరూపాయిల లక్కీడ్రా టిక్కెట్లు పెట్టి వాలంటీర్లు ద్వారా ప్రజలకు బలవంతంగా అమ్మించటం అమానుషం
- చారిత్రక విజయనగర ఘన సంస్కృతీ చిహ్నాలకు పేర్లు మార్చి వైఎస్సార్సీపీ నాయకుల పేర్లు పెడతారా?
- ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించి మీరు ఉత్సవాలు చేసుకోండి
- జనసేన నాయకులు ఆదాడ మోహనరావు



**విజయనగరం, (జనస్వరం) :** జనసేనపార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు అధికార పార్టీపై మరోసారి విరుచుకుపడ్డారు. శనివారం వారి కార్యాలయంలో జనసేనపార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వైఎస్సార్సీపీ విజయనగరంలో ఓ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీగా మారిందని, దీనికి జిల్లా అధికారులందరూ వత్తాసు పలుకతున్నారని దుయ్యబట్టారు. రవాణాశాఖ, జిల్లా కలక్టర్ ఆధ్వర్యంలో లక్కీడ్రా పేరుతో, వాలంటీర్ల ద్వారా ప్రజలకు బలవంతంగా టిక్కెట్లు అమ్మించటం అమానుషమని, ఉత్సవాల పేరుతో పాడైపోయిన రోడ్లను పెద్ద పెద్ద కన్నాలు పెట్టి, ఫ్లెక్సీలు నిషేదమని సాక్షాత్తూ ముఖ్యమంత్రే ప్రకటించినా పార్టీ ప్రచారానికి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడమే కాకుండా కనీసం ప్రజలకు తాగటానికి మంచినీళ్ళు కూడా ఇవ్వకుండా పట్టణమంతా బురదనీరు ఇచ్చి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అధికారులపై మండి పడ్డారు. చారిత్రక నగరమైన విజయనగరం సంస్కృతీ అవశేషాలకు నగర అభివృద్ధి పేరుతో ఇప్పటికే మూడులాంతర్లను కూల్చివేసి తూట్లు పొడిచారని, విజయనగరం జిల్లాలో ప్రజలు అందరికీ తెలిసిన నానుడి, మహారాజ హాస్పటల్ కు రాత్రికి రాత్రే పేరుమార్చాల్సిన అవసరం ఏమొచ్చిందని, 1983లో శిలాఫలకం పైన గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ అని వుంటుందని గుర్తుచేశారు. ప్రజలందరూ ఊరుకుంటే విజయనగరం కోటకు, గంటస్థంభంకు, పెద్ద చెరువుకు, అయ్యకొనేరు గట్టుకు, సంగీత కళాశాలకు, గురజాడ అప్పారావు గృహానికి కూడా మీ వైఎస్సార్సీపీ పార్టీ నాయకుల పేర్లు పెట్టేలా ఉన్నారని, ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారని,ముందు ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించి,మీ ప్రచార వ్యాపారాలు చేసుకోవాలని వైఎస్సార్సీపీ నాయకులకు, అధికారులకు హెచ్చరించారు. జనసేన నాయకులు వంక నరసింగరావు, పత్రి సాయి కుమార్, కళ్యాణ్ సతీష్ పాల్గొన్నారు.

## గరికపాటి చిరంజీవిపై చేసిన వ్యాఖ్యలు సరికాదు

### కడప జిల్లా చిరంజీవి యువత ఉపాధ్యక్షులు జనసేన నాయకులు మాదాస్ నరసింహ

**కడప, (జనస్వరం) :** గరికపాటి చిరంజీవిపై చేసిన వ్యాఖ్యలను ఉమ్మడి కడప జిల్లా చిరంజీవి యువత ఉపాధ్యక్షుడు మాదాస్ నరసింహ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతవరకు మాకు గరికపాటి మీద గౌరవం భక్తి విశ్వాసం ఉండేది. కానీ ఆయన హైదరాబాద్ ప్రోగ్రాంలో చేసిన స్కూలు పిల్లడు చేష్టలను చూస్తే ఇంత నీచుడా ఇంత సహనం లేనోడా ఇంత పిరికివాడా అని మాకు అనిపిస్తుందని అన్నారు. గరికపాటి ప్రవచనాలు మాకు ఇష్టమే. చిరంజీవి ఒక సామాన్యమైన వ్యక్తి కాదు అదొక శక్తి ఆయన కోసం సెల్ఫీలు తీసుకోవడానికి ఎగబడుతున్న మన మహిళ అభిమానులు కానీ వారిని కాదనకుండా మనసు నొప్పించకుండా చిరంజీవి సెల్ఫీలకు ఓకే చెప్పారు. ఇంత చిన్న విషయాన్ని దుష్ట గరకపాటి జీర్ణించుకోకుండా అహంకారముతో కొవ్వెత్తిన ఆంబోతుల మాట్లాడడం చూస్తే సహనం కూడా లేనివాడు ప్రవచనాలు చెప్పడానికి ఎందుకు పనికొస్తాడు చిరంజీవి మంచితనం మానవత్వంతో ఆయన స్ఫూర్తితో గరికపాటి నా నోటితో ఏమని లేక పోతున్నాను.



గరికపాటి వస్తే చిరంజీవి ఎంతో ఆప్యాయంగా పలకరించారు. కానీ చిరంజీవి ఎదుగుదల చూసి తట్టుకోలేక గరికపాటి నిజస్వరూపం బయటపెట్టాడు. ఇలాంటి కుక్కలు ఎన్ని మొరిగిన మెగా ఫ్యామిలీ కి ఒరిగేది ఏమీ లేదని మాదాస్ నరసింహ అన్నారు. మెగా అభిమానులు మనోభావాలు గాయపడేలా మాట్లాడిన గరికపాటి త్వరలోనే గరికపాటి గరికతినే అవకాశం ఉంది. ఇలాగే మాట్లాడిన కమ్యూనిస్టు పార్టీ నేత నారాయణ తర్వాత తన తప్పును తెలుసుకొని వెంటనే చిరంజీవికి క్షమాపణ చెప్పారు. గరికపాటి కూడా వెంటనే క్షమాపణ చెప్పాలని లేకపోతే గరికపాటిని అడ్డుకుంటా మని మాదాస్ నరసింహ హెచ్చరించారు.

## డంపింగ్ యార్డ్ చెత్త నుండి రక్షణ కల్పించాలి

**అనపర్తి (జనస్వరం) :** నియోజకవర్గం, బిక్కవోలు మండలం, కాపవరం గ్రామంలో అనపర్తి డంపింగ్ యార్డ్ నుంచి డంపింగ్ యార్డ్ చెత్తను కాపవరం గ్రామంలో వేయడం జరుగుతుంది. దీనివలన ఎన్నో అనారోగ్య పరిస్థితులు, భూగర్భ జలాలు, పంట పొలాలు దెబ్బతింటున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కాపవరం గ్రామ పెద్దలు యువకులు ధర్నా చేస్తూ ప్రభుత్వాన్ని పర్యావరణ కోరాల నుండి కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## ముస్లిం మైనారిటీల నేస్తం పవన్ కళ్యాణ్

### - పవనన్న ప్రజాబాటలో జనసేనపార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేనపార్టీ నాయకులు కేతం రెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 144వ రోజున 49వ డివిజన్ ఈద్గామిట్ట ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ తిరిగి ప్రజాసమస్యల అధ్యయనం చేసి పరిష్కారం దిశగా పోరాడుతామని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ గడచిన ఎన్నికల ముందు ముస్లిం మైనారిటీలకు ఎన్నో వాగ్ధానాలు చేసిన జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని స్థాపించాక ముస్లింలకు ఎలా అన్యాయం చేస్తున్నారో ప్రతిఒక్కరికి అవగతమవుతోందని అన్నారు. దుల్హన్ పథకం, విదేశీ విద్య, హజ్ యాత్ర సాయం, ట్రాన్సలేటర్ ఉద్యోగాలు విడుదల చేయకపోవడం వంటి వాటి నుండి ఆఖరికి చిన్నపిల్లలకు ఖత్నా (ఒడుగులు తీసే కార్యక్రమం) చేయించలేని దౌర్భాగ్య స్థితిలో వైసీపీ ప్రభుత్వం ఉందని దుయ్యబట్టారు. వక్ఫ్ బోర్డు ఆస్తులకు కూడా వైసీపీ ప్రభుత్వంలో రక్షణ లేకుండా పోయిందని, రాష్ట్రంలో అనేకచోట్ల ఈ ఆస్తులకు సంబంధించి అశాంతి నెలకొందని కేతంరెడ్డి పేర్కొన్నారు. ముస్లిం సోదరులకు నిజమైన నేస్తం పవన్ కళ్యాణ్ గారే అని, పవనన్న ప్రభుత్వంలో ప్రతి ఒక్క ముస్లిం మైనారిటీ సోదరులకు అండగా నిలిచి లబ్ధి చేకూరుస్తామని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముంపునకు గురైన ప్రాంతాల్లో పర్యటించిన ఇచ్ఛాపురం జనసేన నాయకులు



**ఇచ్ఛాపురం, (జనస్వరం) :** శ్రీకాకుళం జిల్లా, ఇచ్ఛాపురం మండలంలో భారీ వర్షాలు వల్ల ముంపునకు గురైన ప్రాంతాలను ఇచ్ఛాపురం జనసేనపార్టీ దాసరి రాజు, జనసేన నాయకులు కలసి పర్యటించారు. ఈ సందర్భంగా దాసరి రాజు పలు గ్రామాల్ని సందర్శించి, అక్కడి పరిస్థితులను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తులసిగాం పంచాయితీలో బలరాంపురం, లండపుట్టుగ, ఇన్నేసుపేట, తులసిగాం గ్రామాల్లో సుమారు 72 ఇల్లు స్థలాలు జగనన్న కాలనీ కింద ఇక్కడ ఇవ్వడం జరిగింది. పద్మాపురం గడ్డ (దొండిగడ్డ) నుండి వచ్చే నీరు వర్షాలకు నిత్యం ఈ కాలనీలోకి వస్తుందని తెలిపారు. ఇక్కడ నిరుపేద కుటుంబాలకు ఇల్లు స్థలాలు ఇచ్చారు. ఇక్కడ ఎలా ఇల్లు కట్టుకుంటారు, ఎలా నివసిస్తారు అని దాసరి రాజు ప్రశ్నించారు. ఈ ప్రాంతానికి అనుకోని వందల ఎకరాలు పంట పొలాలు ఉన్నాయని, వరదలకు పంటలు మునిగి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వాపోయారు. దీనిపైన తక్షణమే ప్రభుత్వ అధికారులు స్పందించి దీని చుట్టూ వాలును (రక్షణ గోడ) నియమించాలి. అలాగే ఈ స్థలంపైన మట్టి కూడ వేసి ఎత్తు చేసి ఈ సమస్యకు శాశ్విత పరిష్కారం చూపాలని జనసేనపార్టీ తరుపున కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్నేసుపేట జనసేన యూత్ లీడర్ దుంగు భాస్కర్ రెడ్డి, నగేష్, దుంగు కుమార్, ఇసురు వెంకటేష్, దుంగు ఢిల్లీ, ఇసురు ప్రసాద్, దుంగు రమేష్, ఇసురు రాజు, దుంగు తారకేష్ తదితరులు పాల్గొన్నారు.